సూర్య
17 వ వసంతంలోకి
వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా
శుక్రవారం 16 ఫిబ్రవరి 2024 : పేజీలు 11

## అన్ని పోలింగ్ స్టేషన్లలో వసతులు, పోలింగ్ సిబ్బందిని సంసిద్ధం చేశాం

**- కలెక్టర్ వి.విజయ్ రామరాజు**

**-రానున్న సాధారణ ఎన్నికల సన్నద్ధత, అభ్యంతరాలపై రాజకీయ పార్టీలతో సమావేశం**



కడప, మేజర్‌న్యూస్: రానున్న సాధారణ ఎన్నికలకు సంబంధించి.. జిల్లా వ్యాప్తంగా పోలింగ్ స్టేషన్ల సదుపాయాలు, పోలింగ్ సిబ్బందిని సంసిద్ధం చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్‌లోని బోర్డ్‌మీటింగ్ హాలులో ఎన్నికల నిర్వహణ సన్నద్ధతపై అన్ని రాజకీయపార్టీల ప్రతినిధులతో కలెక్టర్ వి.విజయ్ రామరాజు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ తోపాటు జాయింట్ కలెక్టర్ గణేష్ కుమార్, కడప నగర కమిషనర్ ప్రవీణ్‌చంద్, ఇంచార్జి డిఆర్వో శ్రీనివాసులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనల మేరకు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాల్సి ఉంటుందని, ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన తర్వాత ఎన్నికల కమిషన్ ఆదేశాలకు అనుగుణంగా ఎన్నికల సిబ్బంది తమ విధులను నిర్వర్తించాల్సి ఉంటుందన్నారు. ఆ మేరకు ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా ఎన్ని పోలింగ్ కేంద్రాల్లో అన్ని సదుపాయాలతో పాటు.. ఎన్నికల విధుల నిర్వహణకు ఎలాంటి కొరత లేకుండా సిబ్బందిని సంసిద్ధం చేయడం జరిగిందన్నారు. మిగతా 2లో

# వాళ్లు తేల్చరు... వీరు ఆపరు...

**-పాత నాన్చుడు ఫార్ములాలోనే పయనిస్తున్న టిడిపి..**

**-క్యాడర్లో తగ్గుతున్న జోష్...**

**-నియోజకవర్గాలలో టికెట్ల కోసం కుమ్ములాటలు...**

**-చంద్రబాబు నిర్ణయాలపై ఎదురుచూపులు...**

**-నాయకుల మధ్య పెరుగుతున్న దూరాలు...**

**-కడప,అన్నమయ్య జిల్లాలో కొంపముంచునున్న టిడిపి అలసత్వం...**

**ఉమ్మడి జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:**

నిర్లక్ష్యం, అలసత్వం ఎంత ప్రమాదమో రాజకీయాలలో నాన్చుడి ధోరణి కూడా అంతే ప్రమాద కరం. మరి టిడిపి అధినేత నారా చంద్ర బాబు నాయుడుకి ఈ ప్రమాదము ఆట ఇష్టమో లేక అలవాటో తెలియదు కానీ అనేకసార్లు ఇలాంటి వ్యవహారం వల్లే ఆయన రాజకీయంగా దెబ్బతిన్నారు. అయితే రానున్న 2024 సార్వత్రిక ఎన్నికల్లో అధికార వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండి కూడా వేగంగా అభ్యర్థులను ఖరారు చేసుకుంటూ ఇప్పటికే 70 మందికిపైగా సిట్టింగ్‌లను మార్చివేసి ధైర్యంగా అభ్యర్థులను ప్రకటిస్తుంటే, ఇప్పటికీ పొత్తులవేటలోపడి టిడిపి అభ్యర్థులను ప్రకటించకుండా ఒక్కొక్క నియోజకవర్గంలో ఇద్దరు ముగ్గురు టికెట్‌కు పోటీపడేలా అవకాశం కల్పిస్తూ స్వయంగా చంద్రబాబు ప్రమాదకరమైన ఆట ఆడుతున్నారు. ఎందుకంటే ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన తర్వాత చివరి నిమిషంలో అభ్యర్థులను ప్రకటిస్తే ఆ అభ్యర్థి ప్రజల వద్దకు వెళ్లి ప్రసన్నం చేసుకోవాలా లేక అసంతృప్తులను బుజ్జగించుకోవాలో అర్థంకాక సగం కాలం అక్కడే గడిచిపోతుంది. మరి టిడిపి అభ్యర్థి తప్పితే మిగిలిన ఎక్కడాకూడా అభ్యర్థులను ఖరారుచేయకుండా టిడిపి అధిష్టానం వ్యవహరిస్తున్న తీరుపట్ల ఆశావహులు లోలోపలే మదనపడిపోతున్నారు. పీలేరు తప్పిస్తే తంబళ్లపల్లిలో మిగతా 2లో

***ఎవరైనా ఒకసారి దెబ్బ తగిలితే దానిని గుణపాఠంగా నేర్చుకొని మరోసారి ఆ విధంగా వెళ్లకుండా పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్లి విజయం సాధిస్తారు. ఇక ఎన్నికలలో అయితే ఎన్ని ఎత్తులు ఎన్ని పైఎత్తులు ఉంటాయో చెప్పనవసరమే లేదు. ఇక వైఎస్ఆర్సిపి కంచుకోటైన కడప అన్నమయ్య జిల్లాలలో రాజకీయంగా విజయం సాధించాలంటే భారీగా కష్టపడాల్సిన పరిస్థితి. అయితే 2019 సార్వత్రిక ఎన్నికల్లో కడప, అన్నమయ్య జిల్లాలలో వైయస్సార్సీపి క్లీన్ స్వీప్ చేయగా, ప్రతిపక్ష పార్టీ కనీసం ఒక్క సీటు కూడా గెలవలేకపోయింది. అయితే రానున్న 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఈ రెండు జిల్లాలలో మారుతున్న సమీకరణాలనేపథ్యంలో ఈసారి టిడిపికి లాభదాయకమైన సీట్లే లభిస్తాయని అంచనాలు ఉన్నా, ఆ అంచనాలు అందుకునేలా టిడిపి అధిష్టానం గానీ, అధినేత చంద్రబాబు కానీ పనిచేస్తున్నట్లు కనిపించడం లేదు. జిల్లాలో నాయకులు కార్యకర్తలు జోష్‌లోఉన్న వారి జోష్‌పై స్వయంగా పార్టీ అధిష్టానమే నీళ్లు చల్లుతుంది. అది ఎలాగా అంటారా అదేనండి టిడిపి కొంప మునగడానికి గతంలో ఏ సూత్రం అయితే పనిచేసిందో అదే సూత్రాన్ని ఇప్పుడు చంద్రబాబు నాయుడు పాటిస్తుండడం. అది ఏంది అనుకుంటున్నారా చివరి నిమిషం వరకు అభ్యర్థులను నిర్ణయించకుండా నాన్చుడు ధోరనిలో వ్యవహరిస్తూ ఉండడం.***



టిడిపి తలపడపోయేది చిన్న చితకా పార్టీతో అయితే సరే,కానీ కడప,అన్నమయ్య జిల్లాలలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలం,బలగం, గత చరిత్ర చూస్తే టిడిపి కొండను ఢీ కొట్టినట్టే. ఈ రెండు జిల్లాలు వైఎస్ జగన్మోహన్ రెడ్డికి కంచుకోటలు. మరి అలాంటి కంచుకోటలలో పాగా వేయాలంటే సైన్యం యుద్ధం మొదలుకాకముందే రంగంలోకి దిగాలి. మరి టిడిపి తరపున ఎన్నికల యుద్ధంలో దిగే నియోజకవర్గ సైనికులకు సైన్యాధిపతిని ఇప్పటికీ నిర్ణయించలేదంటే మరి ఇది గత తప్పిదాలను మరిచిపోవడమా లేక అలసత్వమా, వ్యూహమా అర్థం కావడం లేదు కానీ కడప, అన్నమయ్య ఈ రెండు జిల్లాలలో టిడిపి వ్యవహరిస్తున్న నాన్చుడు వ్యూహం మాత్రం భారీగానే దెబ్బతీసే అవకాశాలు ఉన్నాయి.

**అన్నమయ్య జిల్లా నియోజకవర్గాలపై క్లారిటీ ఎక్కడ?**

నూతనంగా ఏర్పడిన అన్నమయ్య జిల్లాపై జగన్ ముద్రతోపాటు, పెద్దిరెడ్డి ముద్ర కూడా స్పష్టం. రెండు బలమైన శక్తులను ఎదుర్కోవాలంటే పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్లవలసిన టిడిపి ఇప్పటికీ అభ్యర్థులను ఖరారు చేయడంలో ఊగిసలాడుతుండడంతో క్యాడర్లో కూడా రోజురోజుకీ జోష్ తగ్గుతుంది. ఒక్క పీలేరు

**డబ్బు కొట్టు... పట్టా పట్టు**

# జోరుగా సాగుతున్న భూ దందాలు..!

**-అర్హులకు మొండి చేయి -ఎక్కువగా రాజంపేట రాయచోటి డివిజన్ల లోనే**

**-స్పందనకు పోయినా ప్రయోజనం సున్నా -చూసి చూడనట్టు రెవెన్యూ జిల్లా అధికారులు**




అన్నమయ్య, మేజర్ న్యూస్: ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నిరుపేదలకు, సాగుచేసుకొంటూ వారి అనుభవంలో ఉన్న భూములు కానీ భూమిలేని వారికిగాని భూమి ఇవ్వాలనే దృఢసంకల్పంతో అసైన్మెంట్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా వాటిని కొందరు రెవెన్యూ అధికారులు పక్కదోవ పట్టిస్తూ అర్హులకు మొండిచేయి చూపిస్తూ అనర్హులకు అసైన్మెంట్లో చోటిస్తూ జేబులు నింపుకుంటున్నారని ఆరోపణలు భారీగా వినవస్తున్నాయి, భూ పంపిణీని ఓ కమిటీ ద్వారా భూ పట్టాలు పంపిణీ చేయాల్సి ఉండగా అలాంటి ఏమి ఏర్పాటు చేయకుండా వారి ఇష్టానుసారంగా వారి పరిధిలోని రాజకీయ బడాబాబులు చెప్పిన వారికి అదేవిధంగా రెవెన్యూ అధికారులకు జేబులు నింపే వారికే భూమీ ఇస్తున్నారని విమర్శలు రానే వస్తున్నాయి, భూ సమస్యల సంబంధించి వారంలో ఒకరోజు జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వెళ్లిన ఎలాంటి ప్రయోజనం లేదని వాటిని తిరిగి ఆయా మండలాల్లోని తాసిల్దారులకే అప్పగించడంతో ఇది మామూలే అన్న చందంగా తుతూ మంత్రంగా పరివేక్షించి అర్హులకు మొండి చేయి చూపిస్తున్నారని అక్కడక్కడ బాధితులు వాపోతున్నారు, ఇది ఎక్కువగా రాజంపేట రాయచోటి డివిజన్లోనే కొనసాగుతున్నట్లు సమాచారం, ఏది ఏమైనప్పటికీ ప్రభుత్వం మాత్రం అర్హులకు భూ పంపిణీ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టగా జాబితాలో మిగతా 2లో

# నియోజకవర్గంలో రామసుబ్బారెడ్డి వర్గం కనుమరుగైవుతోందా..?

**-టిడిపిలో చేరుతున్న వందలాది కుటుంబాలు**

**-కర్నూలు, అన్నమయ్య జిల్లాలకే పరిమితమైన ఎమ్మెల్సీ పిఆర్**

**-అసంతృప్తిలో ఉన్న కార్యకర్తలు**



**జమ్మలమడుగు మేజర్ న్యూస్:** జమ్మలమడుగు నియోజక వర్గంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించినప్పటి నుంచి తెలుగుదేశం పార్టీకి కంచుకోటగా ఉన్న పొన్నపురెడ్డి శివారెడ్డి కుటుంబం గత ఎన్నికల వరకు తెలుగుదేశం పార్టీలోనే కొనసాగింది. కానీ వైయస్సార్ పార్టీ రాష్ట్రంలో అనూహ్యంగా భారీ మెజారిటీతో గెలుపొంది వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్య మంత్రిగా గెలిచినప్పటి నుంచి తెలుగుదేశం పార్టీలో దశాబ్దాల నుంచి ఉన్న నాయకులు కూడా వైసిపి తీర్థం పుచ్చుకొని ఎమ్మెల్సీలుగా, ఆయా కార్పొరేషన్లకు చైర్మన్లుగా పదవులు పొందారు. ఇదేకోవలో జమ్మలమడుగు నియోజక వర్గంలోని గుండ్లకుంట గ్రామానికిచెందిన మాజీమంత్రి పొన్నపురెడ్డి రామ సుబ్బారెడ్డి ఎమ్మెల్యేగా, మంత్రిగా తెలుగుదేశం పార్టీలో సేవలందిం చారు. వైయస్సార్ పార్టీ అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ వద్దకు నేరుగా వెళ్లి వైయస్సార్ పార్టీలో చేరారు. వెంటనే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రామసుబ్బారెడ్డికి ఎమ్మెల్సీ పదవిలో కూర్చోబెట్టారు. ఎమ్మెల్యే - ఎమ్మెల్సీ కలిసి పాల్గొన్న కార్యక్రమాలే లేవు . అధికార వైయస్సార్ పార్టీలో జమ్మలమడుగు నియోజకవర్గ ఎమ్మెల్యేగా మాజీమంత్రి ఎం.వి.మైసూర్ రెడ్డి సోదరుని తనయుడు 2019లో డాక్టర్ మూలే సుధీర్ రెడ్డి భారీ మెజారిటీతో గెలుపొందారు. తెలుగుదేశంపార్టీ నుంచి వైయస్సార్ పార్టీ తీర్థం పుచ్చుకొని పొన్నపురెడ్డి రామసుబ్బారెడ్డి వైయస్సార్ పార్టీ ఎమ్మెల్సీగా పదవి పొందారు. వీరిద్దరూ అధికార వైసిపి పార్టీలోనే ఉన్నా కూడా వీరిద్దరూ కలిసి ఏనాడు ప్రభుత్వం అమలు చేస్తున్న నవరత్నాలు సంక్షేమ పథకాల కార్యక్రమాల్లో కానీ,ఎలాంటి ప్రభుత్వ కార్యక్రమాల్లో కానీ కనిపించరు. ఎందుకంటే ఒకే పార్టీలో ఉన్న ఎవరికేడర్ వారికి, ఎవరి అనుచ రులు వారికి వేరేగా ఉన్నారు. సుధీర్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలువకముందు పొన్నపురెడ్డి రామసుబ్బారెడ్డి తెలుగుదేశం పార్టీలో ఉన్నప్పుడు ప్రెస్మీట్లో ఒకరిపై ఒకరు దారుణంగా నిందించు కునేవారు. ఒకరిపై ఒకరు అవార్కులు, చవాకులు చేసుకునే వారు. కానీ ఒకే చెట్టు నీడలో ఉన్నా కూడా ఒకే పార్టీలో పనిచేస్తూ ఉన్నా కూడా ఇద్దరూ కలిసి ఏకార్యక్రమాల్లో కలవకపోవడం, ఎవరి అనుచరులు వారికి ఉండడం ఇప్పటికీ కొనసాగుతూనే ఉంది.

**ఎమ్మెల్సీ పిఆర్ ధోరణిపై అనుచరుల అసంతృప్తి ..**

జమ్మలమడుగు ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి తన అనుచరులను ఏమాత్రం పట్టించుకోవడంలేదని కనీసం పార్టీ కార్యాలయానికి పిలవక పోవడం, అనుచరులకు విలువ ఇవ్వడం లేదని 3 దశాబ్దాల మిగతా 2లో

సూర్య
www.suryaa.com
శుక్రవారం
16 ఫిబ్రవరి 2024

## చిట్వేలిలో ఉపాధిహామీ రికార్డులకు భద్రత కరువు



**చిట్వేలి మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా చిట్వేలు మండలం చిట్వేలి ఉపాధి హామీ అధికారుల పనితీరుపై తీవ్రస్థాయిలో విమర్శలున్న మాట వాస్తవమని ప్రజలు చర్చించుకుంటున్నారు భద్రంగా రికార్డులను భద్రపరచుకోవాల్సిన అధికారులు ఆఫీసు క్రింది భాగంలో మెట్ల కింద విలువైన రికార్డులను వేయడం వారికే రికార్డుల నిర్వహణపై ఉన్న చిత్తశుద్ధిని తెలియచేస్తుంది. అనేకసార్లు పత్రికల్లో వచ్చినప్పటికీ వారు రికార్డులను ఇలా గాలికి వదిలేయడం ఎంతవరకు సమంజసం అని మండల ప్రజలు తీవ్రస్థాయిలో చిట్వేలు ఉపాధి హామీ అధికారులను విమర్శిస్తున్నారు ఇటీవల జరిగిన సోషల్ అడిడ్ పై కూడా తీవ్ర స్థాయిలో విమర్శలు వచ్చిన మాట వాస్తవం కంపచెట్లు ఎక్కువ ఉంటాయని పూర్తిగా నీరు ఉండడం వల్ల కోలతలు వేయలేదని ఉపాధి హామీ సోషల్ ఆడిట్ సిబ్బంది హైటెక్ లెవల్లో ఆడిట్ చేశారని అలాగే పోలోపల్లి క్షేత్ర సహాయనిపై అనేక అవినీతి ఆరోపణలు వచ్చినప్పటికీ మండలాధికారులు అతనిని కాపాడడమే విధిగా పెట్టుకున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు తక్షణమే జిల్లా ఉన్నతాధికారులు స్పందించి రికార్డులు నిర్వహణ భద్రతపై చర్యలు తీసుకోవాలని అలాగే అవినీతిపరులైన వ్యక్తులతక్షణమే చర్య తీసుకోవాలని ప్రజల డిమాండ్ చేస్తున్నారు.

## అన్నదాతలను నట్టేట ముంచిన ముఖ్యమంత్రి

### – టిడిపి నియోజకవర్గం ఇంచార్జి దొమ్మలపాటి రమేష్ ఆరోపణ



**నిమ్మనపల్లె,మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రైతుల ద్రోహిఅని టిడిపి మదనపల్లె నియోజకవర్గం ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్ ఆరోపించారు. గురువారం నిమ్మనపల్లి మండలం,అగ్రహారం పంచాయతీ నందు నిమ్మనపల్లి మండల ముఖ్య నేతలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రైతులను దగా చేస్తూ వేదికల మీద రైతులకు నిరంతర కరెంట్ అంటూ జగన్ మోహన్ రెడ్డి అసత్య ప్రచారాలు చేసుకుంటూ రైతులను మోసం చేస్తున్నారని నిప్పులు చెరిగారు. ప్రజా శ్రేయస్సు కోరుతూ ఆంధ్రప్రదేశ్ ను అభివృద్ధి పథంలో నడపగల సమర్థుడు నారా చంద్రబాబు నాయుడు మాత్రమేనని పేర్కొన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు అభివృద్ధి వైపు మొగ్గు చూపుతున్నారని, ఎక్కడకు వెళ్ళినా తెలుగుదేశం పార్టీనీ ప్రజలు ఆదరిస్తున్నారని పేర్కొన్నారు. కావున రానున్న ఎన్నికల్లో ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్న వైకాపాకు ఓటుతో గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నిమ్మనపల్లి మండల నాయకులు చింతపర్తి రెడ్డెప్ప రెడ్డి,క్లస్టర్ ఇంచార్జి మునిరత్నం,రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్,రఘునాథ్ నాయుడు,సోమశేఖర్,యునిట్ ఇంచార్జి విజయ్,గోపి మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీనలవీర గంగాభవాని జాతర కరపత్రాల ఆవిష్కరణ



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** మదనపల్లె మండలం,సిటియం గ్రామంలో వెలసిన శక్తిస్వరూపిణి శ్రీనలవీర గంగాభవాని అమ్మవారి జాతర కరపత్రాలను గురువారం స్థానిక వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయం నందు ఇంఛార్జ్ నిస్సార్ అహమ్మద్, ఎంఎస్ఎంఈ స్టేట్ డైరెక్టర్ మరియు సిటిఎం గ్రామ పంచాయతీ సర్పంచ్ సగినాల ఆనంద పార్థసారథి,ఎంపీపీ రెడ్డమ్మ వెలుగు చంద్రాలతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఆనంద పార్థసారథి మాట్లాడుతూ ఈనెల 24వ తేదీ శనివారం నుంచి 28వ తేదీ బుధవారం వరకు జాతర వేడుకలు అత్యంత వైభవంగా ఆధ్యాత్మిక వాతావరణంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ఇందులో భాగంగా 24వ తేదీ మూల విరాట్టుకు పంచామృతాభిషేకం,25వ తేది సిద్దుల భుక్తి అమ్మవారి ఊరేగింపు,26వ తేది సిళ్ళు,రాత్రి తిరణాల అమ్మవారి ఊరేగింపు,27వ తేది పగలు తిరుణాల కల్లిపాటు అమ్మవారి ఊరేగింపు,28వ తేది దోపు తిరుణాల జరుగుతుందని అదే రోజు నుండి మార్చి మూడవ తేదీ వరకు గొప్ప ఎద్దుల పరష కొనసాగుతుందన్నారు. ఇందు కోసం పశువులకు కావాల్సిన నీరు,నీడ రైతులకు ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో వైస్ సర్పంచ్ తలారి క్రిష్ణప్ప,కౌన్సిలర్ వెంకట శివారెడ్డి,నర్రీ బాబాయ్,పొగకు వీర ప్రతాప్,రూపేష్,సురేంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వీఆర్వోలు సచివాలయాలలో ఉండాలి

**చిట్వేలి మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలు మండలం తాసిల్దార్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో తాసిల్దార్ జ్ఞానేశ్వరి మాట్లాడుతూ ఎవరికి ఎలాంటి ప్రలోభాలకు ఉండకుండా నిక్కచ్చిగా నిజాయితీగా పనిచేసుకోవడమే తన ధర్మమని ఆమె తెలియజేశారు .చిట్వేలలో గత ఆరు నెలల నుంచి ఏం డి యు వాహనాలు ద్వారా కొన్ని ప్రాంతాలలో బియ్యం పంపిణీ జరగలేదని తన దృష్టికి వచ్చిందని సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని అలాగే ఎలక్షన్ సంబంధించిన డబల్ ఎంట్రీలు డెత్ కేసులు గాని ఏవైనా మార్పులు చేర్పులు ఉన్నయెడల ఎప్పటికప్పుడు సంబంధిత రిపోర్టులు పంపిస్తూ ఉన్నామని ఖచ్చితంగా ప్రతి బిఎల్ ఓ ఉన్నది ఉన్నట్లుగా పనిచేయాలని ఎక్కడైనా నిబంధనలు అతిక్రమించి పనిచేసినట్లయితే కఠినంగా వ్యవహరించవలసి వస్తుందని అలాగే మండల కార్యాలయంలోని విఆర్వోలు సంబంధిత సచివాలయాల్లోనే ఎక్కువ ఉండాలని అవసరమైతే తమ కార్యాలయాలకు పిలిపించుకుంటామని చిట్వేలి మండల కార్యాలయాల సముదాయములోని వీఆర్వోల కార్యాలయంలో ఎక్కువ ఉండకూడదని తెలియజేశారు ఎక్కడైనా భూ ఆక్రమణలు జరిగిన సంబంధిత వీఆర్వోలు తక్షణమే సమస్య తన దృష్టికి తీసుకురావాలని ఏ సమస్య పైన అయినా సరే వెంటనే స్పందించాల్సిందిగా క్రింది స్థాయి సిబ్బందిని ఆమె కోరారు.

## జోరుగా సాగుతున్న భూ దందాలు..!

**(మొదటి పేజీ తరువాయి)** అర్హుల పేర్లు లేకపోవడం బాధాకరం, కొన్ని నెలలుగా తమ భూ సమస్యలు ఉన్నాయంటూ కలెక్టర్ కార్యాలయం చుట్టూ తిరిగిన పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు భారీగానే వస్తున్నాయి, జిల్లారెవిన్యూ అధికారులు మండలాల్లోని తహసీల్దార్ కార్యాలయాలపై సక్రమంగా పర్యవేక్షణ చేయకపోవడమేనని ఇందుకు కారణం అంటూ పలువురు వాపోతున్నారు. ఇప్పటికైనా నూతనంగా వచ్చిన జిల్లా కలెక్టర్ అన్ని మండలాల్లోని రెవెన్యూ కార్యాలయాలపై దృష్టి సారించి భూ పంపిణీ జాబితాలోని పేర్లను విచారించి అర్హులైన వారికే భూ పట్టా అందేలా చర్యలు తీసుకోవాలని ఆయా డివిజన్లోని బాధితులు కోరుతున్నారు.




## నియోజకవర్గంలో రామసుబ్బారెడ్డి వర్గం కనుమరుగైవుతోందా..?

**(మొదటి పేజీ తరువాయి)** నుంచి తన వెంట నడిచే కార్యకర్తలు రామసుబ్బారెడ్డిపై తీవ్రంగా అసహనంతోఉన్నారు. ఏనాడు జమ్మలమడుగు నియోజకవర్గంలోనికార్యక్రమాల్లో పాల్గొనడం గాని అనుచరులను, కార్యకర్తలను ఎక్కడికన్నా కార్యక్రమాలకు ం గాని పిలవడం గాని చేయడం లేదని, ఆయన సొంత పనులు, ఆయన సొంత ఆదాయంపై దృష్టి సారించి కార్యకర్తలను అనుచరులను మరిచారని కార్యకర్తలు పెదవి విరుస్తున్నారు. దీంతో సీనియర్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అనుచరులు రామసుబ్బారెడ్డి ధోరణిపై విరక్తి చెంది జమ్మలమడుగు నియోజక వర్గంలో రోజురోజుకూ ప్రజల చేత నీరాజనాలు అందుకుంటున్న టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి దేవగుడి భూపేష్ రెడ్డి ఆధ్వర్యంలో వందల సంఖ్యలో కుటుంబాల తో సహా తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారు. ఈవిధంగా రామసుబ్బారెడ్డి అనుచరులు కార్యకర్తలు కనుమరుగై పోతున్నారు. ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి కూడా నిన్న మొన్న వచ్చిన నాయకులకు కార్యకర్తలకు ఇచ్చిన విలువ కూడా ఎన్నికలకు ముందు నుంచి తమ వెంట నడిచిన కార్యకర్తలకు నాయకులకు కనీస విలువ ఇవ్వడం లేదని వారు కూడా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పై అసహనంగా ఉన్నారు. మరికొద్ది మంది టిడిపి పార్టీలో ఇప్పటికే కుటుంబాలతో చేరారు. రాబోయే ఎన్నికల్లో జమ్మలమడుగు ఎమ్మెల్యేగా ఎవరు గెలుపొందు తారో ప్రజల తీర్పే చెప్పాలి.

## వాళ్లు తేల్చరు... వీరు ఆపరు...

**(మొదటి పేజీ తరువాయి)** ముగ్గురు, మదనపల్లిలో ముగ్గురు, రాయచోటిలో ముగ్గురు, రాజంపేటలో ఐదుగురు, రైల్వేకోడూరులో ఇద్దరు ఇలా టిడిపిలో టికెట్లగోలతో కార్యకర్తలు ఎవరు వైపు వెళ్లాలో తెలియక తలలు పట్టుకుంటున్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికలు టిడిపికి ఎంత ప్రతిష్టాత్మక అయినా పాత మూస పద్ధతి ధోరణిలో గతంలో చేసిన తప్పిదాలే అన్నమయ్య జిల్లాలో తిరిగి టిడిపి అధిష్టానం చేస్తూ ఉండడం తో ఈసారి కూడా టిడిపి గెలుచుకునే అవకాశం ఉన్న సీట్లు కూడా చేజారే అవకాశం మెండుగా ఉంది. నాయకులు కష్టపడుతున్న అధిష్టానం మాత్రం అభ్యర్థుల ఎంపికలో చేస్తున్న నిర్లక్ష్యం టిడిపి కొంప ముంచేలా కనిపిస్తుంది.

**కడప జిల్లాలోనూ అదే తీరు,,,**

వైయస్ఆర్సీపీ కంచుకోట కడప జిల్లాలోని టిడిపి అభ్యర్థుల ప్రకటన ఆలస్యం చేస్తూ వెళ్తుండడంతో ఇప్పటికే కొన్ని నియోజకవర్గాలలో నాయకులు టికెట్ నాకంటే నాకంటూ ప్రెస్ మీట్లు పెట్టి మరి ప్రకటించుకుంటున్నారు. సదరు నియోజకవర్గాలలో కార్యకర్తలు మాత్రం టిడిపి అధిష్టానం చేస్తున్న వేచిచూసే ధోరణితో విసిగిపోయి ఏ నాయకుడు వద్దకు వెళ్లాలో ఎవరికి టికెట్ వస్తుందో తెలియక చివరి నిమిషంవరకు వేచి చూద్దాంలే అనేలా జెండాను పక్కనపెట్టి ఇంకెప్పుడు టికెట్ ప్రకటిస్తారు రా దేవుడా అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే వైసీపీ నుండి పోటీచేసే అభ్యర్థులు ఖరారై ఎన్నికల ప్రచార పనులు కూడా మొదలుపెట్టి గ్రామస్థాయిలో తమ సామాగ్రిని సరఫరా చేశారని సమాచారం. అయితే టిడిపిలో మాత్రం ఆ పరిస్థితి కనిపించడం లేదు. పులివెందులలో బీటెక్ రవి, కడపలో మాధవి రెడ్డి, మైదుకూరు పుట్టా సుధాకర్ యాదవ్ తప్పితే మిగిలిన నియోజకవర్గాల్లో చివరి నిమిషం వరకు ఎవరు అభ్యర్థి అవుతారో తెలియని పరిస్థితి. మరి కడప అన్నమయ్య జిల్లాలలో నియోజకవర్గాలలో ఇలా టికెట్ల కోసం టిడిపి నాయకులు ఎవరికి తోచినవిధంగా వారు ప్రచారాలు చేసుకుంటూ ముందుకు వెళ్తుంటే చివరి నిమిషం వరకు వేచిచూసి ఎవరో ఒకరికి టికెట్ కేటాయిస్తే మిగిలిన వారు సహకరిస్తారా అనేది మిలియన్ డాలర్ల ప్రశ్నే. మరి 40 ఇయర్స్ పొలిటికల్ ఇండస్ట్రీ చంద్రబాబు మనసులో ఏముందో తెలియదు కానీ కార్యకర్తల మనసులో మాత్రం నాన్చుకుంటూ పోతే ఈ రెండు జిల్లాలలో టిడిపి జెండా ఎగరడం చాలా కష్టం అనే భావన ఉంది. గత ఆరు నెలల క్రితం టిడిపిలో ఉన్న జోష్ కేవలం టికెట్ల ప్రకటన ఆలస్యం వలన తగ్గింది. రేపు సరైన అభ్యర్థులను ప్రకటించకపోతే మరింత తగ్గే అవకాశం ఉంటుంది. మరి చావోరేవో లాంటి ఎన్నికలను సీనియర్ నాయకుడిగా చంద్రబాబు నాయుడు ఏ విధంగా ఈ రెండు జిల్లాలలో నడిపిస్తారో వేచి చూడాల్సిందే. ఏది ఏమైనా టిడిపి పాత ధోరణితోనే అభ్యర్థుల విషయంలో ముందుకెళుతున్నది అనేది స్పష్టంగా కనిపిస్తుంది.

## సబ్ రిజిస్టర్ ఆఫీస్‌లో ఆగిన రిజిస్ట్రేషన్ పనులు

**చిట్వేలి మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా చిట్వేలు మండలం చిట్వేల్ సబ్ రిజిస్టర్ ఆఫీస్ లో అగ్ని ప్రమాదం జరిగిన విషయం పాఠకులకు తెలిసినదే గత వారం రోజుల నుంచి సబ్ రిజిస్టర్ ఆఫీసులో ఎటువంటి రిజిస్ట్రేషన్లు జరగడం లేదని ప్రజలకు ముందస్తు సమాచారం లేక పదుల సంఖ్యలో సబ్ రిజిస్టర్ ఆఫీస్ దగ్గరికి రావడం తిరిగి వెనకకు వెళ్లడం జరుగుతున్న ది ఈ విషయంపై ప్రజలు తీవ్ర ఆగ్రహం ఆందోళన వ్యక్తం చేశారు. సబ్ రిజిస్టర్ ఆఫీస్ లో జరిగిన సంఘటన ఎలాంటి చర్యలు తీసుకున్నా రో ఎవరు బాధ్యులు ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉంది. ఆ విషయంపై ఉన్నత అధికారులు దృష్టి పెట్ట కాపోవడం ఎవరు బాధ్యులు నిర్ధారించి పత్రిక ముఖంగా తెలియజేయకపోవడం తీవ్ర విమర్శలకు తావిస్తోంది సబ్ రిజిస్టర్ ఆఫీసులో జరిగిన సంఘటనపై కచ్చితంగా విచారణ జరగాలని ఎంతటి వారైనా సరే కఠినమైన చర్య తీసుకోవాలని ప్రజలు ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నారు రిజిస్ట్రేషన్లు జరగడం లేదని వార్తపై చిట్వేల్ సబ్ రిజిస్టర్ ను వివరణ కోరగా రిజిస్ట్రేషన్ లో జరగని మాట వాస్తవమేనని ప్రస్తుతం విద్యుత్తుకు సంబంధించిన పనులు రిజిస్ట్రేషన్ ఆఫీసులో జరుగుతున్నాయని ఖచ్చితంగా ఒకటిరెండు రోజుల్లోనే పనులు ప్రారంభమవుతాయని తెలియజేయడం జరిగింది.



## అన్ని పోలింగ్ స్టేషన్లలో వసతులు, పోలింగ్ సిబ్బందిని సంసిద్ధం చేశాం

**(మొదటి పేజీ తరువాయి)** జనవరి 22న ఫైనల్ ఎలక్టోరల్ రోల్ పబ్లిష్ చేయడం జరిగిందని, ఓటర్ల జాబితాలో సవరణలు మార్పులు చేర్పులకు సంబంధించి క్షేత్రస్థాయిలో పారదర్శకంగా పరిశీలన నిర్వహించడం జరుగుతోందని అన్నారు. ఎన్నికల ప్రక్రియకు అవసరమైన మేరకు అధికారుల నియామకాలు దాదాపుగా పూర్తి అయ్యాయన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ప్రతి 1,500 మందికి ఒక పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఆదేశాలు ఉన్నాయని, దీనికి అనుగుణంగా పోలింగ్ కేంద్రాల ఏర్పాటు చేయడం జరుగుతున్నదని తెలిపారు. తగిన ఆధారాలను జతపరుస్తూ సంబంధిత ఫారాలను సబ్మిట్ చేయవచ్చని రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో హెచ్ సెక్షన్ సూపరింటెండెంట్ ధనుంజయ, ఈ సెక్షన్ సూపరింటెండెంట్ ప్రమీల, రాజకీయ పార్టీ ప్రతినిధులు లక్ష్మణరావు (బిజెపి), మనోహర్ (సిపిఎం), పాల్ సుధాకర్ (కాంగ్రెస్), శ్రీనివాసులు (ఆమ్ ఆద్మీ పార్టీ), హరిప్రసాద్ (టిడిపి), మల్లికార్జున (వైసీపీ) తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆశయ సాధనలో వాలంటీర్ల సేవలు అమోఘం

**- జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిశోర్**
**-ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధులు వాలంటీర్లు**
**-ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి**





**అన్నమయ్య, మేజర్ న్యూస్:** గ్రామ స్వరాజ్య స్థాపనలో రాష్ట్ర ప్రభుత్వ ఆశయాల సాధనకు కృషి చేస్తున్న వాలంటీర్ల సేవలు అమోఘమని జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిశోర్, రాష్ట్ర శాసనసభ వ్యవహారాల సమన్వయకర్త గడికోట శ్రీకాంత్ రెడ్డిలు తెలిపారు. గురువారం రాయచోటి కలెక్టరేట్ లోని స్పందనహాలులో ప్రభుత్వం వరుసగా 4వ ఏడాది చేపట్టిన "వాలంటీర్లకు వందనం కార్యక్రమం" పై గుంటూరు జిల్లా ఫిరంగిపురం నుంచి ఉత్తమ గ్రామ, వార్డు సచివాలయ వాలంటీర్లకు సేవా మిత్రా, సేవారత్న, సేవా వజ్ర అవార్డులను ప్రధానం చేసే కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, వర్చువల్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిశోర్, రాష్ట్ర శాసనసభ వ్యవహారాల సమన్వయకర్త గడికోట శ్రీకాంత్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్, మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ భాష, మార్కెట్ కమిటీ చైర్మన్ వండాడి వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు, జిల్లా అధికారులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నేడు పురస్కారాలు అందుకున్న వాలంటీర్లు అందరికీ అభినందనలు తెలియజేస్తున్నామన్నారు. గ్రామంలో ప్రజల ఇంటి ముంగిటకే సంక్షేమ పథకాలను చేరవేస్తున్న వాలంటీర్ల సేవలు వెలకట్టలేని అన్నారు. అర్హతే ప్రామాణికంగా ప్రతి పేదవారికి పథకాలు అందేలా వాలంటీర్లు కృషి చేయాలని విధి నిర్వహణలో బాధ్యతగా పనిచేసి ప్రజలకు మరింత చేరువ కావాలన్నారు. సచివాలయానికి ప్రజలకు మధ్య వారదులుగా వాలంటీర్లు అందరూ బాధ్యతగా పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. రాష్ట్ర శాసనసభ వ్యవహారాల సమన్వయకర్త గడికోట శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ... వరుసగా 4వ ఏడాది ప్రభుత్వం నిర్వహిస్తున్న వాలంటీర్లకు వందనం కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. మీ చెంతన ఉండడం, మీతో పాటు గడపగడపకు తిరుగుతున్నప్పుడు.. వాలంటీర్లు చేసే సేవలను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నామన్నారు. ఒక ఆత్మీయతతో ఒక అక్క చెల్లెమ్మ, అన్నా తమ్ముళ్లు, కుటుంబ సభ్యులుగా ప్రజలతో మరియు మాతో వాలంటీర్లు మమేకం అయ్యారు. గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పినట్లు ప్రభుత్వం ద్వారా పేదవారికి చేసే మంచి కార్యక్రమాలను ఒక బాధ్యతగా చేయాలన్నారు. ఎవరికైనా అర్హత ఉంటే చాలు అలాంటి వారికి ప్రభుత్వ పథకాలు అందించాలని సూచించారు. మనల్ని అవతలి వారు ద్వేషించినా ఏ మతం, ఏ వర్గం, రాజకీయం చూడకుండా పథకాలు వర్తింప చేయాలన్నారు. మాటపడిన అనిపించుకున్నా కూడా మంచి చేసే మార్గంలో పయనించండి అన్నారు. సేవా మిత్రా, సేవా రత్న, సేవా వజ్ర వచ్చిన వారినందరినీ మనస్ఫూర్తిగా అభినందిస్తున్నామని.. పురస్కారం పొందడంతో వారి బాధ్యత మరింత పెరిగిందని గుర్తు చేశారు. పురస్కారం పొందిన వారి కంటే రానివారు ఎంత మాత్రం తక్కువ కాదన్నారు. అర్హులందరికీ లబ్ధి అందేలా ఒక బిడ్డగా ఉంటూ.. జగనన్న ప్రభుత్వానికి ప్రజలకు వారధులుగా, సేవాభావం, అంకితభావంతో లంచాలు, వివక్షతకు తావు లేకుండా తమ పరిధిలోని కుటుంబాలకు చేదోడు వాదోడుగా మంచి సంధానకర్తలుగా నిలవాలన్నారు. అనంతరం ఉత్తమ సేవ అందించిన గ్రామ వార్డు సచివాలయ వాలంటీర్లకు సేవా వజ్ర, సేవారత్న, సేవా మిత్రా అవార్డు, నగదు పురస్కారాలను మరియు రూ.12కోట్ల 88 లక్షల 20వేల రూపాయల మెగా చెక్కును ముఖ్య అతిథులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో జీఎస్డబ్ల్యూఎస్ జిల్లా అధికారి లక్ష్మీపతి, జడ్పీ డిప్యూటీ సీఈవో రమణారెడ్డి, గ్రామ వార్డు వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## జాబ్ క్యాలెండర్ ఏది ..మెగా డీఎస్సీ ఏది..!

**- మైదుకూరు నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జునరెడ్డి**



**దువ్వూరు, మేజర్ న్యూస్:** నిరుద్యోగులను నట్టేట ముంచిన సిఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి వ్యతిరేకంగా కడప నగరంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న మైదుకూరు నియోజకవర్గంయూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రెసిడెంట్ కొత్తపల్లి మల్లిఖార్జున రెడ్డి మాట్లాడుతూ అధికారంలోకి రాగానే 2.30 లక్షల ఉద్యోగాల భర్తీ ప్రత్యేక జనవరి 1న జాబ్ క్యాలెండర్ అంటూ ప్రగల్భాల్ పలికిన జగన్ రెడ్డి నిరుద్యోగులను నిలువునా మోసం చేశారని మల్లికార్జున్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు రామ రావు , జిల్లా అధ్యక్షులు బండి సుమంత్ కుమార్, ఎన్ ఎస్ యుఐ రాష్ట్రా అధ్యక్షుడు నాగ మధు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మంచినీటి సమస్య తలెత్తకుండా చూడండి

**-మండల ఉపాధ్యక్షులు సీఎం భాష**



**పోరుమామిళ్ల మేజర్ న్యూస్:** పోరుమామిళ్ల మండల పదవ సర్వసభ్య సమావేశం గురువారం శ్రీ శక్తి భవనంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మండల ఉపాధ్యక్షులు సీఎం భాష పాల్గొని ఆయన మాట్లాడుతూ రాబోవు వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని మండలంలో ఏ పంచాయతీలోనైనా ప్రజలకు నీటి సమస్య తలెత్తకుండా చూడాలని సర్పంచులకు అధికారులకు ఆయన ఆదేశించారు. ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే వాటిని సకాలంలో పరిష్కరించే దానికి కృషి చేస్తానన్నారు. ప్రభుత్వం ప్రజల కొరకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతుందని వాటన్నింటినీ ప్రజలకు చేర్చే బాధ్యత నాయకులపై అధికారులపై ఉందన్నారు. అభివృద్ధి సంక్షేమం అనేవి ప్రభుత్వానికి రెండు కళ్ళలాంటివన్నారు. ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చేలా అధికారులు నాయకులు పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి ముత్యాల ప్రసాద్ , వైస్ ఎంపీపీ రాజశేఖర్ , సొసైటీ డైరెక్టర్ వెంగల్ రెడ్డి , ఎమ్మార్వో శిరీష , మండల స్పెషల్ ఆఫీసర్ చంద్రశేఖర్, ఎంపీడీవో పద్మనాభరావు, ఎంపీటీసీలు, సర్పంచులు, ఉప సర్పంచులు, సంబంధిత శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## జేటాక్స్ పేరుతో ప్రజల నుండి వేలకోట్లు దోచుకున్నా ముఖ్యమంత్రి

**-మాజీ ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి**



**ప్రొద్దుటూరు అర్బన్ మేజర్ న్యూస్:** బాబుషురిటి భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా 65వరోజు పట్టణ పరిధిలోని 11వవార్డు శ్రీరాములపేట,సార్వకట్ట వీధి,మేధరవిధి గురువారం సాయంత్రం తెలుగుదేశంపార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ముందస్తు మానిపెస్టోను ఇంటింటా మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య ,మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి , తెదేపా కడప పార్లమెంట్ సెక్రెటరీ సిద్ధారెడ్డినాగమునిరెడ్డి, స్థానిక నాయకులు మాజీ కౌన్సిలర్ ఘంటశాల సావిత్రమ్మ తెదేపా పట్టణ మాజీ అధ్యక్షుడు ఘంటశాల వెంకటేశ్వర్లు శ్రీనివాసులు నారాయణ సత్యనారాయణ రాయని సుబ్రహ్మణ్యం కుళ్ల సంజీవరాయుడు జిసిపుల్లయ్య వెంకటస్వామి ఉట్టి రామేష్ శివప్రసాద్ అల్లంపుల్లయ్య చంద్ర నారుబోయినపుల్లయ్య సుబ్బారాయుడు కర్ణ పాలరాజు ఇనాయతుల్లా మాజీ సర్పంచ్లు అర్కటవేముల కృష్ణారెడ్డి వెలువలి ప్రతాపరెడ్డి మాజీ కౌన్సిలర్లు వద్దిబాలుడు తలారిపుల్లయ్య టప్పా మహబూబ్ బాషా, కార్యక్రమంలోశివాలయం మాజీ చైర్మన్ పల్లా శంకర్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కారు ఢీకొని వ్యక్తి మృతి



**దువ్వూరు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన దువ్వూరు ఎస్సీ కాలనీకి చెందిన పి జైపాల్ అనే వ్యక్తి గురువారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. వివరాల్లోకి వెళితే దువ్వూరు గ్రామం ఎస్సీ కాలనీకి చెందిన పి. జైపాల్ మైదుకూరులో మున్సిపాలిటీలో పనిచేస్తున్నారు. రోజువారిగా తన పని కోసం మైదుకూరు వెళుతుండగా మండల పరిధిలోని గుడిపాడు గ్రామ సమీపంలో జాతీయ రహదారిలో వెనకనుంచి కారు ఢీకొనడంతో జైపాల్ (46) అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ఇతనికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నట్లు తెలిపారు . పోస్టుమార్టం నిమిత్తం ప్రొద్దుటూరు జిల్లా ఆసుపత్రికి మృతదేహం పంపినట్లు పోలీసులు తెలిపారు .ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## మద్యం అమ్ముతున్న వ్యక్తి అరెస్ట్



**కలికిరి మేజర్ న్యూస్ :** అక్రమ మద్యం అమ్ముతున్న వ్యక్తిని అరెస్టు చేసినట్లు సీ ఐ మోహన్ తెలిపారు. పోలీసుల కథనం మేరకు కలికిరి టౌన్ నగిరిపల్లి క్రాస్ వద్ద సి శ్రీరాములు రెడ్డి కుమారుడు, సతీష్ రెడ్డి (40) , డి పి ఎల్ అమ్ముతున్నాడని సమాచారంపై అతని పట్టుకోగా అతని వద్ద నుండి సెలబ్రిటీస్ ఛాయిస్ బ్రాందీ 10,కింగ్స్ వెల్స్ బ్రాందీ 06,మాన్షన్ హౌస్ బ్రాందీ 05 మొత్తం 21 , 180 ఎంఎల్ క్వాటర్ బాటిల్, 3,300 రూపాయలు విలువ గల మద్యం స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేయడం జరిగిందని సీఐ మోహన్ తెలిపారు. ఈ దాడి లో కానిస్టేబుల్ రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎఫ్ ఆర్టీఐ రాష్ట్ర మహిళా అధ్యక్షులుగా ఎన్.చంద్రకళ



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** ఫోరమ్ ఫర్ ఆర్టీఐ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా అధ్యక్షులుగా అన్నమయ్య జిల్లా, మదనపల్లె పట్టణానికి చెందిన నడిమింటి చంద్రకళను నియమి స్తున్నట్లు ఫోరమ్ ఫర్ ఆర్టీఐ జాతీయ కమిటీ ఒక ప్రకటనలో వెల్లడించింది. గత కొన్నేళ్లుగా ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న చంద్రకళకు ఎఫ్ ఆర్టీఐలో సముచిత స్థానం కల్పించాలని ఆర్టీఐ, హ్యూమన్ రైట్స్ శ్రేణులు నుండి సూచనల మేరకు నిర్ణయం కమిటీ తీసుకుంది. సమస్యలతో సతమతమ వుతున్న వారికి వారికి తాను ఉన్నానంటూ ముందుకు వచ్చి చేయూత నివ్వడం చంద్ర కళకు రాష్ట్ర కమిటీలో చోటు లభించింది. రాయలసీమ జిల్లాల్లో జరిగే సదస్సులలో ప్రమాణ స్వీకారం చేసి,బాధ్యతలు చేపట్టాలని జాతీయ ఉపాధ్యక్షులు మట్ట ప్రసాద్,జాతీయ కార్యదర్శి బివి.నరసింహారావు ఆదేశించారు. ఈ సందర్భంగా చంద్రకళ మాట్లాడుతూ ఈ పదవి తన బాధ్యతను మరింత పెంచిందని ప్రజలకు మరింత చెరువు చేయడమే లక్ష్యంగా పనిచేస్తానని స్పష్టం చేశారు.

## సీసీ రోడ్ నిర్మాణానికి భూమి పూజ

**రైల్వే కోడూరు మేజర్ న్యూస్:**రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారి పల్లి మండలం లో చిన్న ఓరంపాడు పంచాయతీ నందు ఎంపీటీసీ దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో 19 లక్షల రూపాయల వ్యయంతో త్యాగరాజు కాలనీ, భద్రావతి నగర్, అయ్యలరాజుపల్లి బీసీ కాలనీలో



సిసి రోడ్ నిర్మాణ పనులకు ఏపీ టూరిజం డైరెక్టర్, వైసిపి మండల కన్వీనర్ సాయి కిషోర్ రెడ్డి గురువారం భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి కొత్త నరసింహులు, సర్పంచ్ ఆళ్ళ ఈశ్వరయ్య, ఎక్స్ ఎంపీపీ రామకృష్ణయ్య వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీనివాసుడు సర్వభూపాల వాహనంపై ఊరేగింపు



**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్:** తంబళ్లపల్లె మండలం కోసువారిపల్లి లో వెలసిన శ్రీ ప్రసన్న వెంకటేశ్వర ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం శ్రీ వెంకటేశ్వర స్వామి సర్వభూపాల వాహనంపై మాడవీధుల్లో ఊరేగాడు. ఉదయం స్వామివారికి టీటీడీ ప్రధాన అర్చకులు కృష్ణ ప్రసాద్ భట్టార్, ఆలయ అర్చకులు రమేష్ బాబులు ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు, ధూప దీప నైవేద్యాలు, సమర్పించి ఆగమశాస్త్రం అనుసరించి మంత్రోచ్చారణలు, గోవింద నామ స్మరణ మధ్య మంగళ వాయిద్యాలతో స్వామివారు శ్రీదేవి భూదేవి సమేతంగా సర్వభూపాల వాహనంపై శ్రీనివాసుడు ఆలయ మాడవీధుల్లో భక్తులు వైభవంగా ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమాలను టిటిడి ఏఈఓ గోపీనాథ్, టెంపుల్ ఇన్స్పెక్టర్ దుష్యంత్ కుమార్ ఆధ్వర్యంలో జరిగాయి. రాత్రి శ్రీవెంకటరమణ స్వామి కళ్యాణోత్సవం వైభవంగా నిర్వహించడానికి పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు.

# రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం



**కలసపాడు మేజర్ న్యూస్ :** రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలంటే దేశంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలేని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్ డి విజయ జ్యోతి పేర్కొన్నారు. గురువారం కలసపాడులో ఆయన స్వగృహంలో పత్రికా విలేకరులతో మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఎలక్ట్రోల్ బాండ్లు రద్దు చేయడం జరిగిందని, ఎలక్ట్రోల బాండ్లతో బిజెపి ప్రభుత్వం కోట్ల రూపాయల పారిశ్రామికవేత్తల సొమ్మును ప్రజలకు పంచిపెట్టి ఓట్లు సంపాదిస్తున్నారన్నారని దేశంలో ఈ నెల 16వ తేదీ జరగబోయే రైతుబంధుకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిల ఆదేశానుసారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో రైతుబంధుకు కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతిస్తుందన్నారు. అలాగే ఎమ్మెస్ స్వామినాద్ కమిటీ సిఫారసును అమలు చేయడానికి కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉంది. ఈ పది సంవత్సరాలలో రాక్షస పాలనలో మహిళలకు భద్రత లేదు రైతులకు భరోసా లేదు యువతకు ఉద్యోగం లేదు ఇటువంటి పరిస్థితులలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రం,దేశం బాగుంటుంది అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్‌డి విజయ జ్యోతి పేర్కొన్నారు.

# సాయినాథ్ శర్మను కలిసిన కొప్పోలి గ్రామ యువత



**కమలాపురం మేజర్ న్యూస్ :** నియోజకవర్గ పరిధిలోని వల్లూరు మండలం కొప్పోలి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న రాములవారి గుడికి సహాయార్థం అందించాలని రాష్ట్ర టిడిపి మాజీ కార్యదర్శి పుణ్యభూమి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కాశిభట్ల సత్య సాయినాథ్ శర్మ ను కలిసిన యువత, కమలాపురంలోని ఆయన స్వగృహం నందు కొప్పోలి లోని సాయినాథ్ శర్మ అభిమానులు గ్రామ ప్రజలు కలిశారు, అనంతరం సాయినాథ్ శర్మ స్పందించి రాములవారి గుడి ఏర్పాటుకు సహాయం అందిస్తానని తెలిపారు.

# తెలుగుదేశం పార్టీలోకి 50 కుటుంబాలు చేరిక



**మైదుకూరు మేజర్ న్యూస్:** తిరుమల తిరుపతి దేవస్థానం మాజీ చైర్మన్ తెలుగుదేశం పార్టీ మైదుకూరు నియోజకవర్గ ఇన్చార్జ్ పుట్ట సుధాకర్ యాదవ్ గారి ప్రొద్దుటూరు లోని తెలుగుదేశం పార్టీ క్యాంప్ ఆఫీస్‌నందు మైదుకూరు మున్సిపాలిటీలోని 22వ వార్డు వీణ విజయరామ రాజు కాలనీ చెందిన వైఎస్ఆర్సిపి నాయకులు బివి రమణ, వై.రాజేష్, పి,పాలకొండయ్య, పి.శివ,కె.నవీన్ ఏ సుబ్బరాయుడు,బి సాలమ్మ, సి సుబ్బమ్మ, ఎస్ కిషోర్, ఏ.శివ, డి మహేష్ , బి.గని మరియు వారి అనుచర వర్గం 50 కుటుంబాలు వైఎస్ఆర్సిపి నుండి తెలుగుదేశం పార్టీలోకి శ్రీ పుట్టా సుధాకర్ యాదవ్ గారి సమక్షంలో చేరడం జరిగినది. మైదుకూరు మున్సిపాలిటీ క్లస్టర్ ఇంచార్జ్ ఆకుల కృష్ణయ్య, కటారి కృష్ణ,మేకల బాబు చెన్నుపల్లి సుబ్బారెడ్డి, మాదం రమణ, తుపాకుల రమణ, భూమిరెడ్డి ప్రసాదు, బండి అమర్నాథ్, కొండపల్లి ఉమాకాంత్ , చిలుమల నారాయణ, చిలమల నాగయ్య, గంతల రాయప్ప, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.



# అభివృద్ధి చేసిన వైసీపీకి మరో అవకాశం ఇవ్వండి

**- ఎంపీ అవినాష్ రెడ్డి**

**-వజ్రాయుధం లాంటి ఓటును మంచి చేసిన వారికే వేయండి**

**- ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి**

**-జన ప్రభంజనంతో ప్రారంభమైన ఎమ్మెల్యే రాచమల్లు ప్రచార యాత్ర**



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** సంక్షేమంతో పాటు అభివృద్ధి చేసిన వైసీపీ కి మరో అవకాశం ఇవ్వాలని కడప ఎంపీ అవినాష్ రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. గురువారం ప్రొద్దుటూరు పట్టణంలోని మెయిన్ బజార్‌లో వున్న అమ్మవారిశాలతో పాటు రామేశ్వరంలో సాక్షాత్తు శ్రీరామచంద్రమూర్తిచే ప్రతిష్ఠితమైన రామలింగేశ్వర స్వామి ఆలయంలో, భద్రావతి దేవి సమేత భావన్నారాయణ స్వామి వారి ఆలయంలోనూ ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రొద్దుటూరు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి మూడో సారి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసేందుకు ప్రచారం ప్రారంభించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కడప ఎంపీ అవినాష్ రెడ్డి, కడప జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సురేష్ బాబు పాల్గొన్నారు. దివంగత మహానేత వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఎంపీ అవినాష్ రెడ్డి ఎన్నికలకు సమరశంఖారావం పూరించారు. ఈ సందర్భంగా రామేశ్వరం నుంచి వన్ టౌన్ సర్కిల్ వరకు భారీ జన సందోహం మధ్య ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ గత 2 పర్యాయాలు కూడా రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి ఇక్కడ నుండే ప్రచారం ప్రారంభించారని, ఈ పర్యాయం కూడా ఇక్కడే ప్రారంభించి, హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా గెలుపొందాలని ఆశాభావం వ్యక్తం చేశారు. కరోనాతో 2 సంవత్సరములు కోల్పోయినా, మిగిలిన కాలంలోనే ఇచ్చిన హామీలన్నింటినీ 98 శాతం అమలు చేసిన ఘనత వైసీపీ ప్రభుత్వానికి, సీఎం జగన్ మోహన్ రెడ్డి కే దక్కిందన్నారు. వైసీపీ పాలనలో జరిగిన సంక్షేమం, అభివృద్ధిని వైసీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి తెలపడంతో పాటు, టిడిపి పాలనకు, వైసీపీ పాలనకు గల వ్యత్యాసాన్ని వివరించి వైసీపీ కి ప్రజలు తిరిగి పట్టం కట్టేలా చూడాలని సూచించారు. కడప మేయర్, వైసీపీ కడప జిల్లా అధ్యక్షుడు సురేష్ బాబు మాట్లాడుతూ చంద్రబాబు హయాంలో ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు కాలేదన్నారు. ఆ ప్రభుత్వంలో ఇబ్బంది పడిన ప్రజల సమస్యలను గుర్తించి తమ హయాంలో వాటి పరిష్కారానికి కృషి చేశామని వివరించారు. ప్రజలకు జరిగిన సంక్షేమం, అభివృద్ధిని తెలిపాలని వైసీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులకు సూచించారు. వన్ టౌన్ సర్కిల్ లో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఎంపీ అవినాష్ రెడ్డి, కడప జిల్లా వైసీపీ అధ్యక్షుడు సురేష్ బాబు ఆధ్వర్యంలో, వైసీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో పాటు అశేష జన వాహినితో తన ఎన్నికల ప్రచారం ప్రారంభం కావడం సంతోషకరమన్నారు. ప్రజలు వజ్రాయుధం లాంటి తమ ఓటును కేవలం మంచి చేసిన వారికే వేయాలని పిలుపునిచ్చారు. జగన్ మోహన్ రెడ్డి తనపై నమ్మకంతో 2014, 2019లో ఎమ్మెల్యే గా అవకాశం ఇవ్వడంతో పాటు, 2024లో అవకాశం ఇచ్చి, తన విజయాన్ని నల్లేరు పై నడక చేశారని వివరించారు. 60 రోజుల పాటు శ్రమించి వైసీపీ గెలుపుకు పార్టీ శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సాధారణ రైతు కుటుంబంలో జన్మించిన రాచమల్లు కు ఎమ్మెల్యేగా అవకాశం ఇచ్చింది జగన్ అయితే, గెలిపించింది ప్రొద్దుటూరు ప్రజలన్నారు. ప్రొద్దుటూరు పట్టణంలో వైసీపీ హయాంలో సంక్షేమం, అభివృద్ధి జరిగాయని తెలిపారు. అవసరంలో, అభివృద్ధిలో, సంక్షేమంలో, సహాయంలో కనిపించని టిడిపి నాయకులు ఇప్పుడు కేవలం టికెట్ కోసం తనపై అసత్య ఆరోపణలు చేస్తున్నారన్నారు. తాను చేసిన అభివృద్ధిని గుర్తించక, చేయని అవినీతిని తనపై రుద్దే ప్రయత్నం చేయడం వారి అవివేకమన్నారు. టిడిపి లో నలుగురు ఆశావాహుల్లో ఎవరికి టికెట్ వచ్చినా మిగిలిన వారు అతని గెలుపుకు కృషి చేయాలని సూచించారు. ఉమ్మడి కడప జిల్లాలో ప్రొద్దుటూరు వైసీపీ టికెట్ మొదటగా కేటాయించారని, వైసీపీ 2024 గెలుపుకు ఇక్కడే శ్రీకారం కావాలన్నారు. ధర్మ యుద్ధానికి జగన్, రాచమల్లు సిద్ధమన్నారు. రానున్న ఎన్నికలలో ప్రజలు వైసీపీ ని తిరిగి గెలిపించి, తనను ఎమ్మెల్యే గా, అవినాష్ రెడ్డిని ఎంపీ గా, జగన్ ను సీఎం గా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు నియోజకవర్గ వైసీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 200 కుటుంబాలు టీడీపీలోకీ చేరిక



**కలసపాడు మేజర్ న్యూస్ :** కలసపాడు మండలంలోని మామిళ్ళ పల్లెలో బద్వేల్ తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు రితీష్ కుమార్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే విజయమ్మ సమక్షంలో గురువారం సుమారు 200 కుటుంబాలు వైసీపీ నుంచి సొంత గూడు అయిన టిడిపికి చేరాయి. ముందుగా లింగారెడ్డి పల్లె పంచాయతీ నుంచి కొత్తపల్లి సిద్ధారెడ్డి కుమారుడు రంగారెడ్డి ఆధ్వర్యంలో 70 కుటుంబాలు టిడిపి తీర్థం పుచ్చుకున్నాయి ముదిరెడ్డిపల్లి లో అదేవిధంగా మాజీ ఎంపీపీ మరియు జడ్పిటిసి గా బాధ్యతలు నిర్వహించిన దాదన భూపాల్ రెడ్డి, బైరెడ్డి రమణారెడ్డి ఆధ్వర్యంలో సుమారు 60 కుటుంబాలు టిడిపి తీర్థం పుచ్చుకున్నాయి మామిళ్ళ పల్లెలో మన్యం మల్లికార్జున్ రెడ్డి ఆధ్వర్యంలో సుమారు 70 కుటుంబాలు టిడిపి తీర్థం పుచ్చుకున్నాయి ఈ సందర్భంగా బద్వేలు యువ నాయకుడు రితీష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం బాగుపడాలంటే మన తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని మనం ముఖ్యమంత్రి గా గెలిపించేందుకు కృషి చేద్దామని మన అందరం కలిసి మన బద్వేలు టీడీపీ అభ్యర్థి అయినటువంటి బొజ్జ రోషన్న ను అధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. ప్రతి కార్యకర్త ఒక సైనికులుగా పనిచేస్తే బద్వేల్ అంటే వీరారెడ్డి అడ్డా అని నిరూపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ సాధనకారి రంతు తెలుగుదేశం పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి మండల నాయకులు బక్కిరెడ్డి కొండారెడ్డి ,మల్లికార్జున రెడ్డి, కొత్తపల్లి జాన్ రంగారెడ్డి, లింగారెడ్డి పల్లె మాజీ సర్పంచ్ బాల వెంకటరెడ్డి, రామాంజనేయరెడ్డి, భద్రయ్య ఓబులేసు ,షరీఫ్ ,అన్ని మండలాల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు మామిళ్ళ పల్లెలో ముందుగా మేళతాళాలతో ర్యాలీతో ఊరేగింపు నిర్వహించారు.



# 2 సెంట్లలో ఇల్లు కట్టించి తాళాలు ఇస్తాన్నారు

**- టిడిపి ఇంచార్జి ప్రవీణ్ కుమార్ రెడ్డి**



**ప్రొద్దుటూరు అర్బన్ మేజర్ న్యూస్:** గత 2019 ఎన్నికల ముందు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పొద్దుటూరు పరిసర ప్రాంతాల్లో ఉన్న అక్కచెల్లెమ్మలకు రెండు సెంటల్లో ఇల్లు కట్టించి తాళాలు ఇస్తామని ప్రజలను నమ్మించి ఓట్లు వేయించుకున్నారని టిడిపి ఇన్చార్జ్ ప్రవీణ్ కుమార్ రెడ్డి తెలిపారు. గురువారం స్థానిక చిన్న శెట్టి పల్లె రోడ్డులో ఉన్నటువంటి జగనన్న కాలనీలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న కాలనీల్లో కనీస మౌళిక సదుపాయాలు కరువయ్యాయన్నారు. ప్రొద్దుటూరు పట్టణ,మండలంలో రెండేళ్ల క్రితం పేదలకు 24 వేల ఇళ్ల స్థలాలు పంపిణీ చేసిన నేటికీ నిర్మాణ పనులు ముందుకు సాగలేదన్నారు.పట్టాదారుల పేర్లు తారుమారవుతున్నాయని, పట్టాలు అధికారులు వెనక్కి తీసుకుంటారన్నారు. పీఎం ఆవాస్‌యోజన లబ్దిదారులకు బిల్లులు పడుతున్నాయని తమ గోడు వెళ్ళబోసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు లబ్ధిదారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆరోగ్య శ్రీతో పేదలకు కార్పొరేట్ వైద్యం అందిస్తున్న సీఎం జగన్

– వైసీపీ నియోజకవర్గం ఇన్‌చార్జ్ నిస్సార్ అహమ్మద్ – లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** సీఎం సహాయ నిధి పేద ప్రజలకు వరమని వైసీపీ మదనపల్లె నియోజకవర్గం ఇన్‌చార్జ్ నిస్సార్ అహమ్మద్ పేర్కొన్నారు. గురువారం సొసైటీ కాలనీలోని వైఎస్ఆర్ సిపి కార్యాలయంలో ఎనిమిది మంది లబ్ధిదారులకు 23 లక్షల 28 వేల రూపాయల సీఎం సహాయనిధి చెక్కులు అందించారు.ఈ సందర్భంగా నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజల ఆరోగ్య శ్రేయస్సు కోసం అధిక ప్రాధాన్యతని స్తున్నాంన్నారు.ఆరోగ్యశ్రీ పరిధిలోకి 3000 జబ్బులను తీసుకొచ్చారని,ప్రతి పేదవాడికి కార్పొరేట్ వైద్యం అందిస్తూ అండగా నిలబడ్డారని కొనియాడారు. సీఎం జగన్మోహన్ రెడ్డి ఓ మహావృక్షం లాంటి వారని ఆ వృక్షం పచ్చగా ఉంటే పదిమందికి నీడనిస్తోందన్నారు.నిరంతరం ప్రజల శ్రేయస్సు కోసం పరితపిస్తున్న సీఎం జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుందామన్నారు.ప్రజారంజకమైన పాలన అందిస్తూ రాష్ట్ర ప్రజల జీవితాల్లో ముఖ్యమంత్రులు జగన్మోహన్ రెడ్డి వెలుగులు నింపుతున్నారని, ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఏపీఎండిసిచైర్మన్ షమీమ్ అస్లామ్,మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాసులు రెడ్డి,మున్సిపల్ కౌన్సిలర్లు ఎస్.వి.రమణ, భాను ప్రకాష్,వెంకట శివారెడ్డి,రహీం, బి.ఏ.ఖాజా, శ్రీనివాసులు,నరేంద్ర (బాబాయ్),వినుతా భాయి, సలీం,వలసపల్లి యువ నాయకుడు నాగరాజు రెడ్డి ఇతరులు పాల్గొన్నారు.

## రేపటినుండి టిడిపి రాష్ట్ర నాయకులు సీఎం సురేష్ నాయుడు ఎన్నికల ప్రచారం ప్రారంభం



**ప్రొద్దుటూరు అర్బన్ మేజర్‌న్యూస్:** స్థానిక తెలుగు దేశంపార్టీ రాష్ట్ర నాయకులు సీయం సురేష్ నాయుడు శనివారం ఉదయం రామేశ్వరం దేవాలయం దగ్గర నుంచి ఎన్నికల ప్రచారం ప్రారంభిస్తున్నట్లు సి ఎం సురేష్ నాయుడు పేర్కొన్నారు.వైసీపీ ఎమ్మెల్యే రాచమల్లు టిడిపి ని కించపరిచే విదంగా మాట్లాడుతున్నారని అన్నారు.వైసీపీలో మొదట రాచమల్లు పరిస్థితి ఏంటి అని ఆలోచించుకోవాలి,ఎమ్మెల్యే రాచమల్లుకు టికెట్ ఇవ్వొద్దని వైసీపీనేతలేచెబుతున్నారు. రాచమల్లుకు టికెట్ ఇస్తే ఓడిపోతారని ఆ పార్టీ నాయకులు కొత్తపల్లి సర్పంచ్ కొని రెడ్డి శివచంద్రారెడ్డి, కౌన్సిలర్ ఇర్ఫాన్ బాషా బహిరంగంగానే చెబుతున్నారు.వైసీపీ ఎమ్మెల్యే రాచమల్లు వచ్చే ఎన్నికలలో ఓటమి ఖాయమైంది. ప్రొద్దుటూరులో 40 జగన్న ఇల్లు కూడా పూర్తి చేయలేదన్నారు. ఇల్లు కట్టిన వాటికి పూర్తికాకుండానే పగుళ్ళు వస్తున్నాయి. ఈ సమావేశంలో మైనార్టీ నేతవిఎస్ముక్తియర్,ఈవిసుధాకర్ రెడ్డి, నల్ల బోతులనాగరాజు,శెట్టిపల్లెప్రభాకర్ రెడ్డి,పాల్గొన్నారు.



## విద్యకు మించిన ఆస్తి మరొకటి లేదు

– సమాజంలో దోచుకోలేనిది,దొంగలించలేనిది విద్యా జ్ఞానం మాత్రమే..

– జిల్లా సమగ్ర శిక్ష పథక అధికారి డా.అంబవరం ప్రభాకర్ రెడ్డి..

**కడప మేజర్ న్యూస్ :** ఒంటిమిట్ట మండలంలోని కొత్త మాధవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి అక్కడ ఉండే విద్యార్థులతో సమావేశమైనా జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి డాక్టర్ అంబవరం ప్రభాకర్ రెడ్డి, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో విద్యకు మించిన ధనము మరొకటి లేదని అదే విధంగా సమాజం మరింత పురోగతి చెందాలన్న కుటుంబాలలో పేదరికం పోవాలన్నా కుటుంబాలలో సఖ్యత ఉండాలన్న చదువు ఒకటే మార్గమని చదువుకు మించిన ఆస్తి మరొకటి లేదని ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యంతోటి ఆశయంతోటి అనుకున్న స్థానం కోసం పోటీపడి ప్రయత్నం చేయాలని కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని అదే విధంగా పాఠ్య పుస్తకాలే కాకుండా సమాజం గురించి సమాజంలో జరిగే సంఘటన గురించి పేదరికం గురించి మరియు మీ తల్లిదండ్రులగురించిచదవాలనివారు పడే కష్టాలను ఇబ్బందులను గుర్తించాలని తెలిపారు.అదేవిధంగా ప్రతి విద్యార్థి భవిష్యత్తులో రాణించాలంటే చదువు పైన మనసు, దృష్టి నిమగ్నమై మన మనస్సును మన మైండ్ ను అదుపులో ఉంచుకొని మన మనస్సు పరధ్యానం కాకుండా చేయవలసిన విషయాలపైనదృష్టి పెట్టి విజయం సాధించాల న్నారు, అదేవిధంగా కోపాలను అదుపులో పెట్టుకొని సున్నితమైన మనస్తత్వాన్ని విడనాలని ఆయన తెలిపారు అదేవిధంగా ప్రతి విద్యార్థి అనుకున్న లక్ష్యంనెరవేరాలంటేఆత్మవిశ్వాసంతోటి ధైర్య సాహసాల తోటి ప్రయత్నం చేయాలని ఆ ప్రయత్నంలో సఫలీకృతం అవుతారని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలోప్రధానోపాధ్యాయులు , ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..

## సింహాన్ని సింగిల్‌గా ఎదుర్కొనే సత్తా లేకనే బాబు పొత్తులు



పండుగల వైఎస్సార్సీపీ ఆత్మీయ సమావేశం



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల వైఎస్సార్ ఆడిటోరియంలో గురువారం వైఎస్సార్సీపీ ఆత్మీయ సమావేశం పండుగ వాతావరణం లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పులివెందుల మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, చైర్మన్ వరప్రసాద్, ఏపీ సివిల్ సప్లై డైరెక్టర్ గంగాధర్ రెడ్డి, హైదరాబాద్ ప్రాంతవాసి చిరంజీవి, మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, పులివెందుల పురపాలక కౌన్సిలర్లు, జెసిఎస్ ఇన్చార్జులు, కోఆప్షన్ మెంబర్లు, మరియు ఇతర వైకాపా నాయకుల ముఖ్య అతిథుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ముందుగా వైయస్ మనోహర్ రెడ్డి దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.ఈసందర్భంగా వైఎస్ మనోహర్ రెడ్డి, చైర్మన్ వరప్రసాదులు మాట్లాడుతూ రాష్ట్రంలో సింహం లాంటి జగన్మోహన్ రెడ్డిని ఓడించే సత్తా లేకనే చంద్రబాబు తోక పార్టీలతో గుంపులుగా వచ్చేందుకు ప్రయత్నిస్తున్నారని, ఎంతమంది గుంపులు గుంపులుగా వచ్చిన జగన్మోహన్ రెడ్డిని ఎదిరించే సత్తా దమ్ము ఎవరికి లేదని కేవలం జెండాలు జత కలుపుతూ అందరూ ఒకటవుతున్నారే తప్ప, ప్రజల ఆకాంక్షలను అర్థం చేసుకొని వాటికి అనుగుణంగా అడుగులు వేస్తున్నది జగన్మోహన్ రెడ్డి మాత్రమే అని,గడిచిన ఐదేళ్ల పాలనలో సిఎం జగన్ అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికివిశేషకృషిచేశారన్నారు. అర్హతే ప్రామాణికంగానవరత్నాలసంక్షేమ పథకాల ద్వారా పేదల జీవితాల్లో వెలుగులు నింపినట్లు వెల్లడించారు. వచ్చే ఎన్నికల్లో మళ్లీ జగనన్నను ముఖ్యమంత్రి చేసుకోవాల్సినటువంటి అవసరం ఎంతైనా ఉన్నదని అన్నారు. ఈనెల 18వ తారీకు ఆదివారంఅనంతపురంజిల్లాలోరాప్తాడులో జరిగే సిద్ధం భారీబహిరంగసభను జయప్రదం చేసేందుకు ప్రతి కార్యకర్త సిద్ధం కావాలన్నారు. మండల వ్యాప్తంగా వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని సిద్ధం సభను విజ యవంతం చేయాలని కోరారు. రెండవ వైస్ చైర్మన్ హాఫీజ్, పురపాలక కౌన్సిలర్స్‌కోడి రమణ,పార్నపల్లికిషోర్, పురుషోత్తం డేనియల్, రాజ శేఖర్,విజయ్ నాయు డు,కొండల రావు,లక్ష్మీభార్గవి,లక్ష్మీప్రసన్న, రాజేశ్వరి, గుల్జార్ బేగం,శ్యామల,షాహిదా,బలిజ సంఘం అధ్యక్షుడు గూడూరు ప్రసాద్‌కో ఆప్షన్ చంద్రమౌళి, వైకాపా నాయకులునూరుల్లా,ఓరసూల్,సోపాలవీర, మస్తాన్,సిద్దయ్య,అంబకపల్లినారాయణస్వా మి, పోస్టల్ బాలయ్య,చెన్నకేశవులు,మల్లి,మాజీప్రతినిధులు, సచివాలయంకన్వీనర్లు,ట్రేడ్‌యూనియన్,డ్వాక్రా ఆర్పీలు,యువజనవిభాగం,బూత్‌కమిటీ పాల్గొన్నారు.

## భద్రతా నియమాలు పాటించాలి

– మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్



**పులివెందుల మేజర్‌న్యూస్ :** రహదారిపై వాహనదారులు తప్పనిసరిగా భద్రతా నియమాలు పాటించాలని నిర్లక్ష్యం వహిస్తే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ పేర్కొన్నారు. పులివెందులలోని ఆర్టీవో కార్యాలయంలో గురువారం రహదారి భద్రత వారోత్సవాల్లో భాగంగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ అధ్యక్షతన ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధులతో ఆర్టీసీ డ్రైవర్లు, ప్రైవేట్ డ్రైవర్లు మరియు ఇతర ద్విచక్ర వాహనదారులకు రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమాల్లో భాగంగా ద్విచక్ర వాహనం దారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం మానుకోవాలని, ట్రాఫిక్ నిబంధనలపై పూర్తి అవగాహన కలిగి ఉండడం ద్వారానే ప్రమాదాలను నివారించవచ్చునని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిఎం రామకృష్ణ, ఇన్సూరెన్స్ కంపెనీ, మధుసూదన్ ఇతర ప్రైవేట్ ఆర్టీసీ డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

## మరోసారి జగన్‌ను గెలిపించండి

జిల్లా పరిషత్ చైర్మన్ అకేపాటి అమర్ నాధ రెడ్డి



**రాజంపేట టౌన్ మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి అద్భుత సంక్షేమ పరిపాలనను మరో సారి సాధించుకునేందుకు ప్రజలందరు రాబోవు సాధారణ ఎన్నికల్లో సీఎంకి మద్దతునిచ్చి భారీ మెజారిటీతో గెలిపించాలని రాజంపేట వైఎస్సార్ సిపి అసెంబ్లీ అభ్యర్థి ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి కోరారు. రేపు అంటే శుక్రవారం నుంచి ఆయన ఎన్నికల ప్రచారం ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా ఆయన రాజంపేట నూనె వారి పల్లి రోడ్డు లోని ఆకేపాటి భవన్లో ఈరోజు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని మించిన వారెవరు లేరని కొనియాడారు. పేద, బడుగు, బలహీన వర్గాలు, మహిళలు, విద్యార్థులు, యువత, మైనార్టీలు, బీసీలు, ఎస్సీలు,ఎస్టీలుఅన్ని వర్గాల వారికి అన్ని వయస్సుల వారికి అందరికీ సంక్షేమ ఫలాలుఅందాయనిఅన్నారు.ఇలాంటిజగనన్నప్రభుత్వాన్నిమరలా తెచ్చుకోవాల్సినఅవసరంఉందనితెలిపారు. ఈ కార్యక్రమంలోరాజంపేట మున్సిపాలిటీ చైర్మన్‌పోలాశ్రీనివాసులరెడ్డి,మార్కెట్‌కమిటీచైర్మన్‌పోలిమురళి,పార్టీ నాయకులు ఈశ్వరయ్య శామీర్ భాష, కె.వి రమణ ముజఫర్ అహ్మద్ పాల్గొన్నారు.

## విద్యార్థిని షబానాను అభినందించిన మహిళా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి సలీం భాష..

**కడప మేజర్‌న్యూస్ :** విద్యార్థులకు చదువుతోపాటు సేవ భావం కలిగి ఉండుట మంచిదని కోటిరెడ్డి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సలీం భాష అన్నారు, మహిళ కళాశాలలో సెకండ్ బిఎ చదువుతున్న ఎన్ సి సి విద్యార్థిని ఎస్ షబానా ను అభినందించారు, ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ సలీం భాష మాట్లాడుతూ కోటిరెడ్డి ప్రభుత్వ మహిళా కళాశాల నుంచి ఫిబ్రవరి 1వ తేదీ నుండి 12వ తేదీ వరకు అస్సాంలో జరిగిన స్పెషల్ నేషనల్ ఇంటిగ్రేషన్ క్యాంపులో పాల్గొని అధికారులతో ప్రశంసలు అందుకొని దిగ్విజయంగా తిరిగి వచ్చిందని తెలిపారు, మా కళాశాలలో ఎన్‌సిసి ఎన్ఎస్ఎస్ చదువుతోపాటు సేవాకార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనడం అభినందనీయ మన్నారు, మా కాలేజీ నుంచివెళ్లివిజయంతోవచ్చినావిద్యార్థినిషబానాకుఅభినందనలు అని తెలిపారు, ఆయనతోపాటుఎన్‌సిసి అధికారిని డి విన్నీ తేజ, అర్థశాస్త్ర అధ్యాపకులుడాక్టర్ విజయలక్ష్మి దేవి, డాక్టర్ గురు మోహన్ రెడ్డి విద్యార్థినిలు అభినందించారు..



## ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి




**మైదుకూరు మేజర్‌న్యూస్ :** మైదుకూరు మున్సిపాలిటీ పరిధి లోని ఇందిరమ్మ కాలనీలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందుజన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆరోగ్యము మూఢ నమ్మకాలు పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విశ్రాంత ప్రధానోపాధ్యాయులు "ఆగేపాటి వెంకట రమణయ్య" మాట్లాడుతూ చేతులు పరిశుభ్రంగా కడుక్కోవడం వలన ఎటువంటి జబ్బులు దరిచేరవని, కావున ప్రతి ఒక్కరూ చేతులు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు అలాగే ప్రతి ఒక్కరికి నమ్మకం ఉండాలి కానీ మూఢనమ్మకం తో జీవించరాదని, దీనివల్ల ఎన్నోరకాల అనర్థాలు జరుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు వాగ్దానం శివశంకర్, ఇమ్మడిశెట్టి సతీష్ బాబు, పాఠశాల ఉపాధ్యాయులు యాపారాల అంకన్న, సుబ్బారెడ్డి లు పాల్గొన్నారు.



## తల్లిదండ్రుల జ్ఞాపకార్థం బహుమతులు ప్రధానం



**ములకలచెరువు,మేజర్ న్యూస్ :** ములకలచెరువుకు చెందిన కండక్టర్ తోట శ్రీధర్ అయన తల్లిదండ్రులు తోట దామోదరం,తోట లక్ష్మీ దేవమ్మ వారి జ్ఞాపకార్ధం ప్రతి సంవత్సరం విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేస్తారు. అదే విధంగా గురువారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పరీక్షలలో ప్రథమ, ద్వితీయ స్థానం సాధించిన విద్యార్థులకు రూ. 10000 బహుమతులను మరియు పాఠశాలకు విరాళంగా రూ20000 విలువ చేసే ప్రింటర్ ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పి కృష్ణారెడ్డి పాఠశాల ఉపాధ్యాయ బృందం శ్రీధర్ ను సత్కరించారు.

## రైల్వే కోడూరులో వడ్డె ఓబన్న విగ్రహావిష్కరించిన ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు



**రైల్వే కోడూరు మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు పట్టణం ప్రభుత్వాసుపత్రి ఆవరణలో స్వాతంత్ర్య సమరయోధుడు, వడ్డెర వీరుడు వడ్డె ఓబన్న విగ్రహాన్ని ప్రభుత్వ విప్, శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు ఆవిష్కరిం చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ,వడ్డె ఓబన్న ఉయ్యాలవాడ నరసిం హారెడ్డి సాయిధ పోరాటంలో సైన్యాధ్యక్షుడిగా వీరోచితంగా పోరాడుతూ సేవలందించారని అన్నారు. అలాగే ఆయనకు ముఖ్య అనుచరుడుగా, వడ్డెరను,బోయలను, చెంచులుతో కూడి, సంచార తెగలు సైన్యాన్ని సమర్థవంతంగా నడిపాడుని, దట్టమైన నలమల అడవుల్లో కుంఫనీ సన్యాన్ని ఊచకోత కోసి ఉరకలు పెట్టించడంలో ప్రముఖ పాత్ర పోషించిన వీరుడని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప మండల అధ్యక్షుడు రామిరెడ్డి ధ్వజ రెడ్డి,జిల్లా టూరిజం డైరెక్టర్ సుధాకర్ రాజు, బీసీ మానిటరింగ్ సభ్యులు బత్తల సుబ్రహ్మణ్యం, ఉప సర్పంచ్ తోట శివ సాయి, వడ్డెర నాయకులు కుంచాల సుధాకర్, కెవి రమణ, బత్తల చంద్రమౌళి, సుబ్బరాయుడు ,రెడ్డయ్య, లక్ష్మయ్య నియోజకవర్గం నుంచి వడ్డెర నాయకులు,వైసీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విశ్వకర్మ పథకం అమలులో జాప్యం లేకుండా చూడాలి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** విశ్వకర్మ పథకం అమలులో జాప్యం లేకుండా చూడాలని బిజెపి కడప జిల్లా అధ్యక్షులు వంగల శశిభూషణ్ రెడ్డి, ప్రొద్దుటూరు అసెంబ్లీ కన్వీనర్ గొర్రె శ్రీనివాసులు కోరారు. గురువారం వారు ఈవిషయమైజిల్లా కలెక్టర్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రధానమంత్రి ప్రవేశపెట్టిన విశ్వకర్మ యోజన పథకం అమలులో జాప్యాన్ని గురించి తెలపగా జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి, జిల్లా పరిషత్ సీఈఓనీ ఛాంబర్ కు పిలిపించి పథక అమలులో నిర్లక్ష్యం వహించకుండా అమలుపరచాలని సీఈఓకి ఆదేశాలిచ్చారని, ఈ విషయమై జిల్లా పరిశ్రమల అధికారి జయలక్ష్మి తో కూడా మాట్లాడారని తెలిపారు. ఈ విశ్వకర్మ యోజన పథకం అమలుకు కావలసిన స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్లను విరివిగా ఏర్పాటు చేయాలని కలెక్టర్, పరిశ్రమల మేనేజర్ ని ఆదేశించారన్నారప. ప్రొద్దుటూరులో అసెంబ్లీ పరిధిలో ప్రజలు ఇచ్చిన విశ్వకర్మ దరఖాస్తులను శ్రీనివాసులు కలెక్టర్ కి అందజేశారు. దరఖాస్తుదారులందరికీ ప్రొద్దుటూరు అసెంబ్లీ పరిధిలో ట్రైనింగ్ కొరకు అదనంగా సెంటర్ల ఏర్పాటు చేయాలని శ్రీనివాసులు కోరారు. దానికి కలెక్టర్ స్పందించి త్వరలోనే కేంద్రాలు ఏర్పాటుకు అన్ని చర్యలు తీసుకుంటామని ఇచ్చారు. అంతేకాకుండా సచివాలయ సిబ్బంది మరియు సర్పంచులు ప్రజలు ఇచ్చిన దరఖాస్తుల ను వెంటనే పరిశీలించి ఎలాంటి రాజకీయాలు లేకుండా రాజకీయ నాయకుల ప్రమేయం లేకుండా పంపించాలని ఆదేశాలు జారీ చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మైదుకూరు అసెంబ్లీ కన్వీనర్ మాచునూరు సుబ్బరాయుడు, జిల్లా ఉపాధ్యక్షురాలు లక్ష్మి దేవి, జిల్లా ఉపాధ్యక్షులు సుబ్రహ్మణ్యం, జిల్లా కార్యాలయ కార్యదర్శి లక్ష్మణరావు పాల్గొన్నారు.

## క్యాన్సర్,సుఖవ్యాధులపై అవగాహన...



**పెద్దతిప్పసముద్రం, మేజర్‌న్యూస్ :** పెద్దతిప్పసముద్రం మండలంలోని మల్లెల పంచాయతీలోగురువారంఎయిడ్స్ నియంత్రణా సంస్థ ఆధ్వర్యంలో కృషి సంస్థ గ్రామీణులకు ఎయిడ్స్ , క్యాన్సర్ , సుఖవ్యాధులపై అవగాహన కల్పించారు. అనంతరం ప్రజలకు పలు వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో సంస్థ అధికారి శ్రీనివాస్ , చంద్ర నాగమ్మ , భారతి , సంఘమిత్ర మంజుల తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో రౌడీ గూండా పాలన సాగుతోంది

### – రాజంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ మలిశెట్టి వెంకటరమణ



**రాజంపేట ప్రతినిధి మేజర్‌న్యూస్ :** వైసిపి పాలనలో ఆంధ్ర రాష్ట్రంలో రౌడీ,గూండా పాలన సాగుతుందని జనసేన పార్టీ రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జి మలిశెట్టి వెంకటరమణ తెలిపారు. గురువారం ఆయన ఇండేన్ గ్యాస్ వద్ద గల జనసేన పార్టీ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ వై.యస్ జగన్మోహన్ రెడ్డి తమ అధినేత పవన్ కళ్యాణ్ భీమవరం పర్యటనకు సెల్ టవర్ సాకు చూపి పర్యటనను అడ్డుకోవడం హేయమైన చర్య అని అన్నారు. జగన్మోహన్ రెడ్డికి గానీ,వైసిపి మంత్రులకు గాని ఏనాడు సెల్ టవర్లు అడ్డు రాలేదా అని ప్రశ్నించారు. అధికార పార్టీకి ఒక న్యాయము, ప్రతిపక్షాలకు మరొక న్యాయమా అని మండిపడ్డారు. టిడిపి, జనసేన కూటమికి ప్రజలలో ఉన్న ఆదరణ చూసి ఓటమి భయంతోనే తమ నాయకుడి పర్యటనలను అడ్డుకుంటున్నారని విమర్శించారు. రానున్న ఎన్నికలలో అత్యధిక మెజారిటీతో గెలుపొంది తాము అధికారంలోకి వస్తామని, దౌర్జన్య,నిరంకుశ పాలన నుంచి ప్రజలకు విముక్తి కల్పిస్తామని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు భాస్కర పంతులు, పోలిశెట్టి శ్రీనివాసులు, గోపి,చౌడయ్య, వీరయ్య ఆచారి, కిషోర్,జనసేన వీర మహిళలు శిరీష,మాధవి,తదితరులు పాల్గొన్నారు.

## సురేష్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఇందిరమ్మ కాలనీలో ఉచివైద్య శిబిరం



**పీలేరు మేజర్ న్యూస్ :** అన్నమయ్యజిల్లాపీలేరు ఇందిరమ్మ కాలనీ శ్రీ కోదండ రామస్వామి ఆలయం ఆవరణలో తెలుగుదేశం పార్టీ పీలేరు పట్టణ అధ్యక్షులు దళ వాయి సురేష్ కుమార్ రెడ్డి, (కంచిసూరి)శ్రీరాములునాయక్ ఆధ్వర్యంలో, తిరుపతి కి చెందిన శ్రీ రమాదేవి మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ తరపున యూరాలజీ, జనరల్ వైద్యురాలు డా:వేద తేజ,ప్రీతి, లోకేశ్వరి,జ్యోతిలు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటుచేసి,యాక్సిడెంట్,ప్రాక్చర్, పక్షవాతం, జ్వరం, మలేరియా డెంగ్యూ, ఫోలియో, వెన్నెముక వ్యాధి, మెదడులోని గడ్డలు, టిబి, థైరాయిడ్, బిపి, షుగర్,లాంటి వ్యాధ్యులకు వైద్యం అందించి మందులు పంపిణీ చేశారు. న్యూరో సర్జరీ, ప్లాస్టిక్ సర్జరీ, వెంటి లెటర్, వెన్నె ముక ఆపరేషన్ లు, తలలో రక్తం గడ్డకట్టడం, పాయిజన్, లాంటి మేజర్‌కేసులకు,అన్నివిభాగములు కల్గి ఉన్నాయని, ఈఎస్ఐ కార్డు కలిగిన వారికి తిరుపతి శ్రీ రమాదేవి మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో ఉచితంగా వైద్యం అందిస్తామని అన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరం గురువారం ఉదయం 9:గంటల నుండి మధ్యా హ్నం 2వరకు రెండు వందల మందికి వైద్యం అందించి నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి,కోటపల్లె బాబురెడ్డి,పీలేరు నియోజకవర్గ తెలుగు యువత అధికార ప్రతినిధి స్పోర్ట్స్ మల్లి, మండల ప్రధాన కార్యదర్శి, పసుపులేటి లక్ష్మీకర,అగ్రహారం వెంకట రమణారెడ్డి, స్వరూప్ కుమార్ రెడ్డి,చెన్నారెడ్డికాలనీ హరి,రెడ్డి ముని, షామియాన జయన్న, ముదుపుల వేముల భాస్కర,యల్లమందశ్రీను,మాజీ సర్పంచ్ చంద్రయ్య,హరి,సురేంద్ర,పద్మావతినగర్‌మురళీ మోహన్,సురేష్,అబ్బవరం సురేష్,ప్రభాకర్ రాజు, కాలనీ ఎర్ర సీను,ఆంజి, చిరంజీవి, రాజేష్,పాల్గొన్నారు.

## సిద్ధం బహిరంగ సభకు తరలిరావాలి

### – వైఎస్సార్‌సీపీ కన్వీనర్ కె.చంద్రఓబుల్ రెడ్డి



**వేంపల్లె మేజర్ న్యూస్:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పేదింటి భవిష్యత్తును మరింత గొప్పగా మార్చే పరిపాలన అందించేందుకు మన వైఎస్సార్‌సీపీ ని మరోసారి గెలిపించేందుకు సిద్ధం పేరుతో బహిరంగ సభలను శ్రీకారం చుట్టారని వైఎస్సార్‌సీపీ వేంపల్లె మండల కన్వీనర్ కె.చంద్రఓబుల్ రెడ్డి పేర్కొన్నారు. ఈనెల 18న అనంతపురం జిల్లా రాప్తాడులో జరిగే సిద్ధం బహిరంగ సభకు తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. గురువారం స్థానిక ఆ పార్టీ కార్యాలయంలో జేసిఎస్ కన్వీనర్ ఆర్.శ్రీనివాసులు, ఎంపిపి ఎన్. లక్ష్మిగాయిత్రీ లతో కలిసి ఎంపిటిసిలు, సర్పంచులు, వార్డుసభ్యులు,నేతలు, కార్యకర్తలు, అభిమానులతో ఆయన సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గడిచిన ఐదేళ్ల పాలనలో సిఎం జగన్ అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి విశేష కృషి చేశారన్నారు. అర్హతే ప్రామాణికంగా నవరత్నాల సంక్షేమ పథకాల ద్వారా పేదల జీవితాల్లో వెలుగులు నింపినట్లు వెల్లడించారు. వచ్చే ఎన్నికల్లో మళ్లీ జగనన్నను ముఖ్యమంత్రి చేసుకోవాలని.. అనంతపురం, రాప్తాడులో జరిగే సిద్ధం భారీ బహిరంగ సభను జయప్రదం చేసేందుకు ప్రతి కార్యకర్త సిద్ధం కావాలన్నారు. ఈ భారీ బహిరంగ సభకు సుమారు 30 బస్సుల్లో తరలివెళ్లేందుకు సిద్ధంకావాలన్నారు. మండలవ్యాప్తంగా వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని సిద్ధం సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లయ్ సంస్థ డైరెక్టర్ షబ్బీర్‌వలీ,యువజనవిభాగంకన్వీనర్ కె.రవిశంకర్ గౌడ్,తదితరవైకాపా నేతలు, శ్రేణులు పాల్గొన్నారు.



# 11,12 వార్డులలో భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో భూపేష్ రెడ్డి

భూపేష్ రెడ్డి సమక్షంలో 10 టిడిపిలో కుటుంబాలు చేరిక





గడపగడపకు తిరుగుతున్న భూపేష్ రెడ్డి

**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :** జమ్మలమడుగు మున్సిపాలిటీ పరిధిలోని 11.12 వార్డులలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించిన జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి భూపేష్ సుబ్బరామిరెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా భూపేష్ రెడ్డి . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహానాడులో సూపర్ సిక్స్ పేరుతో మినీ మేనిఫెస్టో విడుదల చేశారన్నారు.మహిళల కోసం మంచి పథకాలు పొందుపరిచారన్నారు.ఇందులో భాగంగా ఆడబిడ్డ నిధి కింద 18 ఏళ్లు పైబడిన మహిళలకు నెలకు 1500 చొప్పున సంవత్సరానికి 18 వేల రూపాయలు, తల్లికి వందనం పథకం కింద పిల్లలను స్కూలుకు పంపే ప్రతి తల్లికి ఒక్కొక్కరికి 15000 చొప్పున ఎంతమందిని బడికి పంపిస్తే అంతమందికి వర్తింపజేసేలా,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,ఏడాది 3 గ్యాస్ సిలిండర్లు, ఇంటింటికి సురక్షిత మంచినీరు ఇలాంటి పథకాలు ప్రజలకు అందుబాటులోకి ఇచ్చి వారిని పూర్ టు రిచ్ అయ్యేలా పథకాలను ప్రవేశపెట్టార న్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే మున్సిపాలిటీలలో పన్ను శాతం తగ్గిస్తామని రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని అన్నారు జమ్మలమడుగు మున్సిపాలిటీ పరిధిలోని 11.12 వార్డులలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించిన జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి భూపేష్ సుబ్బరామిరెడ్డి ఈ సందర్భంగా భూపేష్ రెడ్డి మహానాడులో సూపర్ సిక్స్ పేరుతో మినీ మేనిఫెస్టో విడుదల చేశారన్నారు.మహిళల కోసం మంచి పథకాలు పొందుపరిచారన్నారు.ఇందులో భాగంగా ఆడబిడ్డ నిధి కింద 18 ఏళ్లు పైబడిన మహిళలకు నెలకు 1500 చొప్పున సంవత్సరానికి 18 వేల రూపాయలు, తల్లికి వందనం పథకం కింద పిల్లలను స్కూలుకు పంపే ప్రతి తల్లికి ఒక్కొక్కరికి 15000 చొప్పున ఎంతమందిని బడికి పంపిస్తే అంతమందికి వర్తింపజేసేలా,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,ఏడాది 3 గ్యాస్ సిలిండర్లు, ఇంటింటికి సురక్షిత మంచినీరు ఇలాంటి పథకాలు ప్రజలకు అందుబాటులోకి ఇచ్చి వారిని పూర్ టు రిచ్ అయ్యేలా పథకాలను ప్రవేశపెట్టార న్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే మున్సిపాలిటీలలో పన్ను శాతం తగ్గిస్తామని రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రిగా చేసుకుంటేనే రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తుందని అలాగే జమ్మలమడుగు అభివృద్ధి చెందాలంటే సైకిల్ గుర్తుపై ఓటు వేసి తనని ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా భూపేష్ రెడ్డి సమ క్షంలో 10 కుటుంబాలను పార్టీ కండువా కప్పి తెలుగుదేశం పార్టీ కుటుంబంలోకి ఆహ్వానించడం జరిగింది పార్టీలో చేరినవారు.ప్రేమ్ కుమార్. పుష్పరాజు. మాబు. మస్తాన్వలి. భాష. తదితర కుటుంబాలు పార్టీలో చెరినారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి . దేవగుడి యూత్. జనసేన పార్టీ నాయకులు నాగార్జున. భాగ్యమ్మ.దేవమ్మ. పవన్.జింకల భాష.చెన్నయ్య. శేఖర్ రెడ్డి . మస్తాన్ రెడ్డి.మూలింటిగురప్ప.శివ, ప్రభాకర్.జయచంద్ర.మద్దిలేటి. భాస్కర్.సత్యం. సురేష్.ఓబులేసు. దివాకర్ తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ నాయకులు,కార్యకర్తలు, దేవగుడి కుటుంబ అభిమానులు, పాల్గొన్నారు. ని ముఖ్యమంత్రిగా చేసుకుం టేనే రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తుందని అలాగే జమ్మలమడుగు అభివృద్ధి చెందాలంటే సైకిల్ గుర్తుపై ఓటు వేసి తనని ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా భూపేష్ రెడ్డి పార్టీ కండువా కప్పి తెలుగుదేశం పార్టీ కుటుంబంలోకి ఆహ్వానించడం జరిగింది పార్టీలో చేరినవారు.ప్రేమ్ కుమార్. పుష్పరాజు. మాబు. మస్తాన్వలి. భాష. తదితర కుటుంబాలు పార్టీలో చెరినారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి గారు. దేవగుడి యూత్. జనసేన పార్టీ నాయకులు నాగార్జున. భాగ్యమ్మ.దేవమ్మ. పవన్.జింకల భాష.చెన్నయ్య. శేఖర్ రెడ్డి . మస్తాన్ రెడ్డి.మూలింటిగురప్ప.శివ, ప్రభాకర్. జయచంద్ర. మద్దిలేటి. భాస్కర్.సత్యం. సురేష్.ఓబులేసు. దివాకర్ తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ నాయకులు,కార్యకర్తలు, దేవగుడి కుటుంబ అభిమానులు, పాల్గొన్నారు.





# యోగా విద్యా ద్వారానే సంపూర్ణ ఆరోగ్యం

**మైదుకూరు మేజర్న్యూస్ :** నెహ్రూ యువ కేంద్రం" "అమ్మ సేవా సమితి" సంయుక్త ఆధ్వర్యంలోనంద్యాల్ రోడ్ మైదుకూరు లో గల "వెంకట్ రాముడు వి ఆర్ జూనియర్ జూనియర్ కళాశాల నందుజాతీయ యువజన వారోత్సవాల్లో భాగంగా వివేకానంద" చిత్రపటానికి పూలమాల సమర్పించి "యూత్ ఫర్ పీస్ డే" కార్యక్రమంలో యోగా విద్యగురించికళాశాల విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కలిగి ంచడం జరిగిందిఈ కార్యక్ర మానికిముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రముఖ యోగ ఆచార్యులు "డాక్టర్ కృష్ణారెడ్డి" పాల్గొని యోగా విద్య వలన కలిగే ప్రయోజనాలను వివిధ ఆసనాలు ద్వారా కాలేజీ విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కల్పించడం తో పాటు యోగ విద్య సాధన చేయడం వలన శారీరక మానసిక ప్రశాంతత, ఆరోగ్యం తో పాటు ఏకాగ్రత దీర్ఘకాలిక జబ్బులను కూడా అదుపు చేయ వచ్చునని అన్నారుఈ సందర్భంగా యోగా ఆచార్యులు డాక్టర్ "కృష్ణారెడ్డి' కళా కళాశాల కరస్పాం డెంట్ "శీలం వెంకటరాముడుని "శాలువా"తో ఘనంగా సన్మానించడం జరిగిందిఈ కార్యక్రమం లో కళాశాల కరస్పాండెంట్ శీలం వెంకటరాముడు, ప్రిన్సిపాల్ బండి తిరుమలేష్, సుశీలమ్మ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు ఇమ్మడిశెట్టి సతీష్ బాబు, సమరత సేవా ఫౌండేషన్ డివిజన్ ధర్మ ప్రచారఖ్ దేవిశెట్టి సుబ్రమణ్యం, మండల కన్వీనర్ మద్దిలేటి రెడ్డి, వాగ్దాదం శివశంకర్, కళాశాల సిబ్బంది లు పాల్గొన్నారు.

# మా ఊరు దువ్వూరు – మా సమస్య బస్టాండ్

– పార్లమెంటుకు అసెంబ్లీకి పోటీ చేసే అభ్యర్థులను నిలదీయండి

– స్టిక్కర్లను విడుదల చేసిన బిజెపి నాయకులు



స్టిక్కర్లను విడుదల చేస్తున్న బిజెపి నాయకులు

**దువ్వూరు, మేజర్న్యూస్ :** మండల కేంద్రమైన దువ్వూరులో ఆర్టీసీ బస్టాండ్ నిర్మించాలని గత కొన్ని సంవత్సరాల నుంచి బిజెపి నాయకులు ఆందోళన చేపట్టారు చాలామంది నాయకులు హామీ ఇచ్చారు దువ్వూరులో బస్టాండ్ నిర్మించ లేదని బిజెపి రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యులు ఆరవీటి హరికృష్ణ మండల అధ్యక్షులు పల్లె సుబ్బారెడ్డి లు పేర్కొన్నారు. గురువారము మండల కేంద్రమైన దువ్వూరు సెంటర్ నందు మా ఊరు దువ్వూరు మా సమస్య బస్టాండ్ అనే స్టిక్కర్లను బిజెపి నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు ఆరవేటి హరికృష్ణ, పల్లె సుబ్బారెడ్డి,అమ్మిరెడ్డి రాజగోపాల్ రెడ్డిలు మాట్లాడుతూ రాబోవు ఎన్నిక లలో మైదుకూరు అసెంబ్లీ నియోజకవర్గానికి, కడప పార్లమెంట్ నియోజకవర్గానికి పోటీ చేసే అభ్యర్థులు మన ఇంటి వద్దకు వచ్చినప్పుడు కచ్చితంగా దువ్వూరులో బస్టాండ్ నిర్మించాలని, ఇది మా హక్కు అని ప్రతి ఒక్కరూ అడగాలని వారు తెలిపారు. మా ఊరు దువ్వూరు మా సమస్య బస్టాండ్ అనే స్టిక్కర్లను ఇంటింటికి అతికించడం జరుగుతుందని బిజెపి నాయకులు తెలిపారు. గతంలో కొందరు ప్రజా ప్రతినిధులు బస్టాండ్ కు భూమి పూజ చేస్తామని,ఇంతవరకు భూమి పూజ చేయలేదని దువ్వూరు మండల ప్రజలు అంటున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బ్రహ్మాచారి, నేలటూరు రంగనాథ్ ,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# దళితుల భూమిని అన్యాయంగా తీసుకున్న వారిపై చర్యలు తీసుకోవాలి



**కడప మేజర్న్యూస్ :** దళితుల భూమిని అన్యాయంగాఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని కడప రెవెన్యూ డివిజనల్ అధికారికి ఆంధ్రప్రదేశ్ బహుజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు అందెల బాల ఓబయ్య వినతిపత్రాన్ని అందించారు. గురువారం ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ పెండ్లిమరి మండలం,ఉలవలపల్లె గ్రామ నివాసి కొండూరు విమల గారి స్వాధీన అనుభవములో ఉన్న భూమి పెండ్లిమర్రి మండలం, కొండూరు గ్రామ పొలము సర్వే నెంబరు 814/1లో విస్తీర్ణము 1.50 సెంట్లు, సర్వే నెంబరు 814/3లో విస్తీర్ణము 0.59 సెంట్లు వెరశి మొత్తం 2.09 సెంట్లు భూమిని ఇదే భూమికి ప్రక్కన ఉన్న అంబటి అక్కిరెడ్డి గారి కుమారుడు అంబటి వెంకట రెడ్డి, అంబటి పవన్ రెడ్డి, జగదీష్ రెడ్డి అను వీరు అన్యాయముగా ఆక్రమించుకున్నారు. కావున ఆర్డీవో తమ భూమి సమస్యను త్వరితగతిన పరి ష్కరించు విధంగా చర్యలు తీసుకొని సదరు వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలనికోరారు ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బహుజన సంక్షేమసంఘంతరుపునజిల్లా అధ్యక్షులు దావీదు, రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు బి. విజయ, పెండ్లిమర్రి మండల కన్వినర్ సూరీ తదితరులు పాల్గొన్నారు..

# మృతి చెందిన కానిస్టేబుల్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**సిద్దవటం మేజర్న్యూస్ :** తూఫాన్ విపత్తులో మృతి చెందిన కానిస్టేబుల్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసినట్లు 11వ బెటాలియన్ కమాం డెంట్ పి. రవి శంకర్ తెలిపారు. మండలంలోని 11వ పోలీస్ బెటాలియన్ లో గురువారం ఇటీవల తూఫాన్ విపత్తులో మరణించినటువంటి పిసిసి226 ఎస్. సత్య కుమార్ కుటుంబానికి అందవలసిన అదనపు కార్పస్ ఫండ్ రూ.1 లక్ష రూపాయల చెక్కును ఆయన సతీమణి ఎస్.రాజికి అందజేశారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణలో మృతి చెందిన కుటంబానికి ఎల్లప్పుడు తమ సహాయ సహకారాలు ఎల్లవేళలా అంద జేస్తామ న్నారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఎస్. గులాం దస్తగిరి, కార్యాలయ సూపరింటెండెంట్ వరలక్ష్మి పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు మరణించిన చప్పిడి కృష్ణారెడ్డి

నివాళులర్పించిన ప్రజా సేవకుడు సాయినాథ్ శర్మ..

**వీరుపనయనపల్లి మేజర్న్యూస్ :** మండల పరిధిలోని పోచంరెడ్డిపల్లి గ్రామా నికి చెందిన చప్పిడి కృష్ణారెడ్డి ప్రమాదవశాత్తు మరణించడం బాధాకరమని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ మాజీ కార్యదర్శి, తెలుగు నాడు ప్రజాసేవ సమితి రాష్ట్ర అధ్యక్షుడు కాశీభట్ల సత్య సాయినాథ్ శర్మ అన్నారు, కమలాపురం నియోజకవర్గం లోని వీరపనాయన పల్లి మండలం పోచం రెడ్డి గ్రామంలోని తన అనుచరుడైన భార్గవ రెడ్డి మేనమామ స్వర్గస్తులైన విషయం తెలుసుకొని అక్కడికి వెళ్లి కృష్ణారెడ్డి భౌతికాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు, అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామంలో కష్టపడి పనిచేసి మంచి వ్యక్తిగా పేరుతెచ్చుకున్నవ్యక్తి అన్నారు,కృష్ణారెడ్డినివిధికబళించడంచాలాబాధా కరమ న్నారు, వారి కుటుంబ సభ్యులను పరామర్శించరూ, తన పట్ల ఎంతో ప్రేమ అభిమానాలు చూపిన కుటుంబానికి తన వంతు చేయూతనిస్తానన్నారు..



# మాకు న్యాయం చేయండి

## కమలాపురం డ్వాక్రా మహిళల ఆవేదన..



**కమలాపురం మేజర్‌న్యూస్ :** కమలాపురం పట్టణంలోని సుమతి గ్రూప్ కు చెందిన డ్వాక్రా మహిళలు సుమారు తొమ్మిది లక్షల మేరకు నష్టపోయామని తమ డబ్బులు వచ్చేలా చూడాలని గ్రూప్ సభ్యులు వేడుకుంటున్నారు. వివరాలకు వెళ్తే కమలాపురం పట్టణంలోని ఆర్ పి మరియు బీసీ పాయింట్ నడిపే ఓ మహిళ ఇద్దరూ చేతివాడని ప్రదర్శించి ఈ నగదును బ్యాంకు ఖాతాలో జమ చేయకుండా పక్కన పోగేసుకున్నట్లు విశ్వసనీయ సమా చారం. సుమతీ గ్రూప్ సభ్యులు 13 లక్షల రూపాయలురుణాన్ని బ్యాంక్ ద్వారా తీసుకుని 30 కంతులుగాను ప్రతి నెల 50000 నగదును తమ అకౌంట్లో జమ వేయా ల్సిందిగా గ్రూప్ లీడర్ల ద్వారా అనిమేటర్‌కు అందజేయడం జరిగింది. ఆర్.పి, బీసీ పాయింట్ వద్ద ప్రతి నెల 50000 చెల్లించవలసి ఉండగా అందులో కొంతమేర తగ్గించి కడుతూ బీసీ పాయింట్ మహిళతో కలిసి 27 నెలలు ఇదే తంతు నడిపింది. తాజాగా ఆసరా డబ్బులతో మిగతా మూడు కంతులు జమ వేసి తాము తీసుకున్న బ్యాంకురుణాన్ని పూర్తి చేయమని పట్టణంలోని ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ అధికారులను కలవగా తొమ్మిది లక్షల పదివేల రూపాయలు పెండింగ్‌లో ఉన్న విషయాన్ని బ్యాంకు అధికారులకు తెల పడంతో డ్వాక్రా మహిళలు లబోదిబో మంటున్నారు. ఇదే విషయమై నగర పంచాయతీ కమిషనర్, మెప్మా అధికారులకు విన్నవించుకోగా సరైన స్పందన లేకపోవడంతో జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేసినట్లు బాధితులు పేర్కొన్నారు. తమకు న్యాయం చేయాలని లేకపోతే తమకు మరణమే శరణమని వాపోతున్నారు.


# విలేఖరులు కావలెను

17 సంవత్సరాలుగా వెలువడుతున్న ప్రముఖ తెలుగు దినపత్రికలో పనిచేయడానికి మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో విలేఖరి, ఆర్.సి. ఇన్‌చార్జి, స్టాఫ్ రిపోర్టర్‌గా పని చేయడానికి వెంటనే దరఖాస్తు చేసుకోండి.

**కడప జిల్లా**

**కడప నియోజకవర్గంలో**
కడప సిటీ, క్రైం, టౌన్, అర్బన్

**జమ్మలమడుగు నియోజకవర్గంలో**
జమ్మలమడుగు రూరల్,
మైలవరం, పెద్దముడియం

**ప్రొద్దుటూరు నియోజకవర్గంలో**
ప్రొద్దుటూరు రూరల్

**మైదుకూరు నియోజకవర్గంలో**
ఖాజీపేట, బీ మఠం

**బద్వేలు నియోజకవర్గంలో**
బద్వేలు ఆర్సీ ఇన్‌చార్జ్
బద్వేలు టౌన్

**పులివెందుల నియోజకవర్గంలో**
సింహాద్రిపురం

**అన్నమయ్య జిల్లా**

**రాయచోటిలో**
రాయచోటి క్రైం, సంబేపల్లి

**పీలేరు నియోజకవర్గంలో**
గుర్రంకొండ, కలకడ, పీలేరు రూరల్, వాయల్పాడు

**రాజంపేట నియోజకవర్గంలో**
ఒంటిమిట్ట, వీరబల్లి,
ఓబులవారిపల్లి, పెనగలూరు

**మదనపల్లి నియోజకవర్గంలో**
మదనపల్లి రూరల్, అర్బన్, క్రైం,
రామసముద్రం

**తంబళ్లపల్లె నియోజకవర్గంలో**
పిటియం, తంబళ్లపల్లె,
పెద్దమండెం, కురుబలకోట

కడప వైఎస్సార్, అన్నమయ్య జిల్లాలలో
అన్ని కేంద్రాల్లో
పని చేయడానికి ఆసక్తి కలిగిన
అనుభవజ్ఞులైన వారు సంప్రదించ వచ్చును.

సూర్య

యన్.ఆరీఫ్ అలి రీజినల్ మేనేజర్

ఇర్షాద్ బేగ్ బ్రాంచ్ మేనేజర్

సెల్ :
80740 10854
98854 04140
76720 42522


# నిర్దిష్ట ప్రణాళికతో గృహనిర్మాణ లక్ష్యాన్ని సాధించాలి

## మండల అధికారులకు ప్రత్యేక అధికారి ఓబులేష్ నందన్ – ఎంపీడీవో ఎస్.సుగుణశ్రీ



మాట్లాడుతున్న ప్రత్యేక అధికారి ఓబులేష్ నందన్

**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** పేదలందరికి ఇళ్ళు నిర్దేశిత లక్ష్య సాధన దిశగా అడుగులేస్తూ ప్రతి అంశంలోనూ పురోగతి సాధించాలని మండలంలోని అధికారులకు మండల ప్రత్యేక అధికారి ఓబులేసునందన్, ఎంపీడీవో సుగుణ శ్రీ లు పేర్కొన్నారు. గురువారం ఎంపీడీవో కార్యాలయంలోని మండల పరిషత్ సభా భవనంలో ప్రత్యేక అధికారి ఓబులేసు నందన్, మండల అభివృద్ధి అధికారి ఎస్. సుగుణ శ్రీ మండలంలోని అధికారులతో సమావేశం నిర్వహించారు. జగనన్న హౌసింగ్ కాలనీల్లో గృహ నిర్మాణ పనుల పురోగతి, మౌలిక వసతులు, అభివృద్ధి పనులు, ప్రభుత్వ పథకాల అమలు తీరు, పురోగతి, తదితర అంశాల అంశాలపై మం డలంలోని అధికారులకు, గ్రామ అధికారులకు, సచివాలయ సిబ్బందికి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టి అమలు చేస్తున్న సేవలు, సంక్షేమ పథకాలు ప్రజలకు సంతృప్త స్థాయిలో అందాలనే ప్రభుత్వ లక్ష్యం మేరకు ప్రతి ఒక్కరూ నిబద్ధతతో పని చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ జిల్లా ఉన్నతాధికారులు నివేదికలు అడుగుతున్నారని మనందరం కష్టపడి జగనన్న పక్కా గృహాలను పూర్తి చేయించాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలిపారు. గ్రామ సచివాలయ సిబ్బంది సమయ పాలన పాటించాలని వారు సూచించారు. ప్రభుత్వాన్ని చూస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి లబ్ధిదారునికి అందేలా చూడాలన్నారు . తర్వాత ఉండి సంక్షేమపథకాలువారు ఉంటే వారి గుర్తించి వారికి పథకాలుఅందేటట్లుచూడాలనిసచివా లయ సిబ్బందికి తెలిపారు.కార్యక్రమంలోఈవోపి ఆర్‌డి శివ ప్రసాద్,పంచాయతీకార్య దర్శులు, వెల్ఫేర్ అసిస్టెంట్లు,మహిళా పోలీసులు,తదితరులు పాల్గొన్నారు.



సమావేశానికి హాజరైన అధికారులు

# విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధే లక్ష్యంగా పనిచేయండి

## – ఉపాధ్యాయులతో మదనపల్లె డివైఈవో శ్రీరాం పురుషోత్తం



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధే లక్ష్యంగా టీచర్లు పనిచేయాలని మదనపల్లె డివైఈవో శ్రీరాం పురుషోత్తం అన్నారు. గురువారం స్థానిక మాయాబజారులోని వివేకానంద మున్సిపల్ ఉన్నత పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాలను సబ్జెక్టుల వారీగా తనిఖీ చేశారు.పదో తరగతి విద్యార్థులతో మాట్లాడి పలు అంశాలకు సంబంధించి ప్రశ్నలను అడిగి సమాధానాలను రాబట్టారు. నేటి పోటీ ప్రపంచంలో ఆంగ్ల భాష యొక్క ప్రాముఖ్యతను గుర్తించి విద్యార్థులకు ఆ దశగా తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులను కోరారు.రాబోవు 10వ తరగతి పబ్లిక్ పరీక్షలలో విద్యార్థులు ప్రతిభను కనబరిచి ఉత్తమ ఫలితాలు సాధించేలా వారికి ప్రత్యేక శిక్షణ కల్పించాలన్నారు.విద్యాశాఖ రూపొందించిన ప్రత్యేకవిధానాన్నిపాఠశాలల్లో అమలు పరచాలన్నారు.విద్యార్థుల సామర్థ్యాలకు అనుగుణంగా చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ కనబడు చాలన్నారు.ఫార్మేటివ్ అసెస్మెంట్ సమ్మేటివ్ అసెస్మెంట్లకు సంబంధి ంచి విద్యార్థులు రాసిన పరీక్షా పేపర్లను ఈ సందర్భంగా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.అనంతరం పాఠశాలలో అమలు అవుతున్న జగనన్న గోరు ముద్ద,రాగి జావా కార్యక్రమాలను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్నిఅందించివారిలోపోషకవిలువలుపెంపొందించాలన్నారు.ఈ కార్యక్రమంలోపాఠశాలఇన్చార్జి ప్రధానో పాధ్యాయులు శ్రీనివాసులు, ఉపాధ్యాయులు పురం వెంకటరమణ,గాలి రవీంద్ర,ఖాదర్ బాష,విద్యార్థులు పాల్గొన్నారు.


సూర్య

పాఠకులకు విజ్ఞప్తి

సూర్య పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నేటి దినపత్రిక సూర్యలో ప్రచురితమయ్యే కథనాలు, వార్తలు మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మేము వార్తలను మరింత ఆసక్తికరంగా తీర్చిదిద్దడానికి వీలవుతుంది.

9885404140 ఫోన్ నెంబర్‌కు ప్రతి రోజూ ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగప డుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే...

**ప్రజా స్పందన, నేటి దినపత్రిక సూర్య**

వైఎస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లాలు

8074010854,9885404140

ఈ నెంబర్లకు సంప్రదించండి


# గ్రామీణ పాడి రైతులకు లయన్స్ క్లబ్ అండగా ఉంటుంది

## – లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** లయన్స్ క్లబ్ ఆఫ్ మదనపల్లె ఆధ్వర్యంలో ఉచిత మెగా పశువైద్య శిబిరం నిర్వహించడం జరిగిందని లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి తెలిపారు.మదనపల్లె నియోజకవర్గం నిమ్మనపల్లి మండలం మారుమూల గ్రామమైన నల్లకొండలో పాడి రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని మెగా పశువైద్య శిబిరం ఏర్పాటు చేశారు.ఈ శిబిరానికి 195 ఆవులు,285 గొర్రెలు,మేకలను రైతులు తీసుకు రాగా వాటిని పశువైద్యులు పరీక్షలు నిర్వహి ంచడంతోపాటు వైద్య చికిత్సలు అందజేయడం జరిగింది.అలాగే రైతులకు ఉచితంగా మందులను పంపిణి చేయడం జరిగింది.పశుసంవర్థక శాఖ రిటైర్డ్ అసిస్టెంట్ డైరెక్టర్ లయన్ హసన్ సాహెబ్ మరియు పశువుల ఆసుపత్రి సిబ్బంది ఈ క్యాంపులో పాల్గొని వైద్య సేవలు అందించడం జరిగింది.ఈ క్యాంపుకు స్థానిక ప్రభుత్వ పశువైద్యులు సహకారం అందించారు.ఈ సందర్భంగా డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి మాట్లాడుతూ గ్రామీణ పాడి రైతులకు లయన్స్ క్లబ్ అండగా ఉంటుందన్నారు.గ్రామీణ రైతుల ఆర్థిక పరిపుష్టికి ప్రధాన ఆర్థికవనరులుపాడిపశువులే అన్నారు.అవి ఆరోగ్యంగా వున్నప్పుడు మాత్రమే పాడి రైతులు సంతోషంగా ఉంటారని పేర్కొన్నారు.ఈ క్రమంలోనే తరచుగా గ్రామాల్లో పశు వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తూరైతాంగానికిఅండగానిలవడంజరుగుతోం దని చెప్పారు. కార్యక్రమంలోజిఎస్టిసభ్యుడు లయన్ మహేష్,పశు వైద్యులు, సిబ్బందిస్థానికరైతులు పాల్గొన్నారు.



# ములకలచెరువు సీఐగా ట్రైనీ డిఎస్పీగా ప్రశాంత్...

**ములకలచెరువు, మేజర్ న్యూస్ :** ములకలచెరువు సర్కిల్ కార్యాలయంలో సీఐగా ట్రైని డిఎస్పీగా ప్రశాంత్ గురువారం బాధ్యతలు చేపట్టారు.ఈ సంద ర్భంగా డిఎస్పి ప్రశాంత్ మాట్లాడుతూ గతంలో బి కొత్తకోట పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్సైగా ట్రైనీ డిఎస్పీగా పని చేసి ప్రస్తుతం ములకలచెరువు సర్కిల్ పరిధిలో సీఐ గా ట్రైన్ డిఎస్పీగా వచ్చాననీ సర్కిల్ పరిధిలో శాంతిభద్రల నియంత్రణ కోసం కృషి చేస్తానని తెలిపారు.



బాధ్యతలు చేపడుతున్న ట్రైనీ డీఎస్పీ ప్రశాంత్

# అపుస్మా క్యాలెండర్ రూపకల్పన అద్భుతం

- అన్నమయ్య జిల్లా అపుస్మా అధ్యక్షులు రఘునాథ రెడ్డి
- ఎంఈఓ ప్రభాకర్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరణ




**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** ప్రైవేటు స్కూల్స్ యాజమాన్యాలకు ఉపయుక్తంగా ఉండే విధంగా ఆంధ్రప్రదేశ్ ప్రయివేటు అన్ ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ (అపుస్మా) నూతన క్యాలెండర్ -2024ను ముద్రించడం జరిగిందని అన్నమయ్య జిల్లా అధ్యక్షులు,మదనపల్లె సెవెన్ హిల్స్ కరస్పాండెంట్ రఘునాథ రెడ్డి పేర్కొన్నారు.గురువారం సాయంత్రం మండల రిసోర్స్ సెంటర్ నందు ఎంఈఓ ప్రభాకర్ రెడ్డి చేతుల మీదుగా అపుస్మా క్యాలెండర్- 2024 ఆవిష్కరించారు.అన్నమయ్య జిల్లా అపుస్మా అధ్యక్షులు రఘునాథ రెడ్డి,న్యూలిటిల్ ఫ్లవర్ రామకృష్ణ రెడ్డి,సాయి విద్యానికేతన్ శ్రీనివాస రావు,ఎస్.వి.ఎల్ రాటకొండ ప్రసాద్,బూన్ శంకర్,విద్యార్థి రుద్ర బాబు, గీతావాణి లావణ్య,జ్ఞానజ్యోతి శ్రీరాములు,డైమండ్ చక్రపాణి తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.ఈ సందర్భంగా అపుస్మా సేవలను అన్నమయ్య జిల్లా అపుస్మా అధ్యక్షులు రఘునాథ రెడ్డి కొనియాడారు.రాష్ట్ర వ్యాప్తంగా అపుస్మా బలమైన సంస్థగా ఉందని వివరించారు.ఇటీవల క్యాలెండర్ ఆవిష్కరణకు హజరైన విద్యాశాఖ మంత్రి బోత్స సత్యనారాయణ ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు ప్రభుత్వానికి రెండు కళ్ళ లాంటివని వాటిని పేర్కొనడం జరిగిందని వివరించారు.అపుస్మా ప్రతినిధులు ఎమ్మెల్సీలుగా ఎన్నిక కావడం సంతోషంగా ఉందన్నారు.రాబోయే రోజుల్లో అపుస్మా మరింత బలోపేతంచేయడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని ప్రకటించారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రయివేటు స్కూల్స్ కరస్పాండెంట్లు హాజరయ్యారు.

# పేదల గుడిసెలను తొలగించడం రెవెన్యూ అధికారులకు తగదు

### భూ కబ్జాదారులను వదిలి, పేదలపై ప్రతాపం చూపుతున్న రెవిన్యూ అధికారులు

### సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్ ఘాటు విమర్శ...

**బద్వేల్ మేజర్ న్యూస్ :** మండలంలోని ప్రభుత్వ భూములను ఆక్రమించుకొని సొమ్ము చేసుకుంటున్న భూకబ్జాదారులను వదిలి పేదలు వేసుకున్న గుడిసెలను తొలగించడం రెవెన్యూ అధికారులకు తగదని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీర శేఖరు అధికారులను విమర్శించాడు. గురువారం గోపవరం మండల రెవెన్యూ కార్యాలయం నందు సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1557 సర్వే నెంబర్లు 500 మంది పేదలు గుడిసెలు వేసుకుని ఉంటే కంటగింపు కలిగిన రెవెన్యూ అధికారులు నిర్దాక్షంగా పేదల గుడిసెలను కూల దొయడం దుర్మార్గమైన చర్యని ఆయన పేర్కొన్నాడు. గుడిసెలు వేసుకుంటున్న పేదలకు అండగా నిలిచిన సిపిఐ నాయకులు పెంచలయ్య ఖాదర్బాషాలను అరెస్టు చేపించడం అన్యాయమని అన్నాడు. మండలంలో భూ కబ్జాదారులు యదేక్షగా ప్రభుత్వ భూములు ఆక్రమించుకుంటే వారి జోలికి పోకుండా ముడుపులు తీసుకుని కబ్జాదారులకు కొమ్ముకాస్తున్న రెవెన్యూ అధికారుల పై కలెక్టర్ గారు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశాడు. ఎక్కడైతే పేదలు గుడిసెలు వేసుకుని కాపురాలు ఉన్నారో అక్కడనే వారికి పట్టాలు ఇచ్చి పక్కా బిల్డింగ్ ఏర్పాటు చేయాలని ఆయన కోరాడు. లేనిపక్షంలో జిల్లా వ్యాప్త ఆందోళన చేపడుతామని ఆయన హెచ్చరించాడు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు పి వెంకటరమణ బద్వేలు మండల కార్యదర్శి నాగ దాసరి ఇమ్మానియేల్ నాయకులు పెంచలయ్య నరసింహులు 200 మంది పేదలు పాల్గొన్నారు.



# సార్వత్రిక ఎన్నికలను సజావుగా నిర్వహించడంలో నోడల్ అధికారులదే కీలక పాత్ర

### నోడల్ అధికారుల విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలి - ఫిబ్రవరి 25 తర్వాత ఎప్పుడైనా నోటిఫికేషన్ రావచ్చు

### ఎన్నికల నిర్వహణ, సన్నద్ధతకు ఇప్పటినుంచే ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలి - జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్





**అన్నమయ్య మేజర్‌న్యూస్ :** 2024 సార్వత్రిక ఎన్నికలను సజావుగా నిర్వహించడంలో నోడల్ అధికారుల పాత్ర కీలకమని జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ అన్నారు.గురువారం రాయచోటి కలెక్టరేట్ లోని స్పందన హాల్లో... నియోజకవర్గ రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ఆదేశాల మేరకు ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు ఎన్నికల సమయంలో చేపట్టాల్సిన వివిధ కార్యకలాపాలను సమర్థవంతంగా పర్యవేక్షించేందుకు ప్రత్యేకంగా జిల్లా స్థాయిలో నోడల్ అధికారులను నియమించడం జరిగిందన్నారు. త్వరలో వచ్చే సాధారణ ఎన్నికలను ఎలాంటి అవాంతరాలు లేకుండానిష్పక్షపాతంగా నిర్వహించడానికి ఆయా అంశాలలో నోడల్ అధికారులకు విధులను కేటాయించడం జరిగిందని బాధ్యతాయుతంగా విధులను నిర్వహించి ఎన్నికలను విజయవంతం చేయాలన్నారు. అధికారులందరూ ఎన్నికల సంఘం జారీ చేసే సూచనలకు అనుగుణంగా 2024 శాసనసభ మరియు పార్లమెంట్ సార్వత్రిక ఎన్నికలు పూర్తయ్యే వరకు ఎప్పటికప్పుడు జిల్లా ఎన్నికల అధికారి ద్వారా కేటాయించబడిన విధులను చిత్తశుద్ధితో నిర్వర్తించాలన్నారు.అలాగేఅధికారులందరూఎన్నికల సమయంలో సందర్భానుసారం నిర్వర్తించాల్సిన విధులు,చేపట్టాల్సిన పనులు, ప్రక్రియలకు సంబంధించి ఎన్నికల సంఘం ద్వారా జారీ చేయబడిన మాన్యువల్లు,హ్యాండ్‌బుక్‌లుసర్క్యులర్‌లను క్షుణ్ణంగా చదివి అవగాహన కలిగించుకోవాలన్నారు. ఎన్నికల నియమాలు విధానాలతో ఇప్పటి నుంచే తమను తాము సన్నద్ధం చేసుకోవాలని తెలిపారు. ఎన్నికల నిబంధనలకు సంబంధించిన బుక్‌లెట్‌లను ఈసిఐ వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చునని తెలిపారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను ఎటువంటి ఇబ్బంది లేకుండా నిష్పక్షపాతంగా చేయడానికి నియోజకవర్గ ఈఆర్ఓలతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకోవాలని కోరారు. నియమించబడిన నోడల్ అధికారులందరూ వారికి కేటాయించిన సబ్జెక్టుకు సంబంధించిన ఫైళ్లను ఎప్పటికప్పుడు సమర్పించాలని తెలియజేశారు. నోడల్ అధికారులందరినీ జాయింట్ కలెక్టర్, జిల్లా రెవెన్యూ అధికారి పర్యవేక్షిస్తారని మరియు ఎన్నికల సంబంధిత కార్యకలాపాల్లో ఎలాంటి లోపాలు లేకుండా చూసుకోవాలన్నారు. ఎన్నికల విధులలో నిర్లక్ష్యం వహించడం, బాధ్యతారహితంగా ప్రవర్తిస్తే చాలా తీవ్రంగా పరిగణించబడుతుందని, అమలులో ఉన్న ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం తప్పు చేసిన అధికారులపై చర్యలు తీసుకోబడుతుందన్నారు. నోటిఫికేషన్ వచ్చిన తర్వాత షెడ్యూల్ ప్రకారం ప్రణాళికబద్ధంగాపనిచేసే ఎన్నికలను విజయవంతం చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్, అడిషనల్ ఎస్పీ రాజ్ కమల్, డిఆర్వో సత్యనారాయణ రావు, నియోజకవర్గ ఈఆర్వోలు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకపోతే సమ్మెకు సిద్ధం..

### 27న చలో విజయవాడ , ఏపీ జేఏసీ ఉమ్మడి వైస్సార్ కడప జిల్లా నాయకుల పిలుపు




**కడప మేజర్‌న్యూస్ :** ముఖ్య మంత్రి వై యస్ జగన్ మోహన్ రెడ్డి చొరవ తీసుకోని ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను త్వరగా పరిష్కరించాలని ప్రభుత్వ మొండి వైఖరి కి నిరసనగా ఈ నెల 14 నుంచి ప్రత్యక్ష ఆందోళనలకు సిద్ధమని ఏపీ జేఏసీ వైస్సార్ కడప జిల్లా అధ్యక్షులు బి శ్రీ నివాసులు, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజా ఎస్టీయూ నాయకులు ఇలియాస్ తదితరులు మాట్లాడుతూ. గత నాలుగున్నర ఏళ్లుగా ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్లు ప్రభుత్వానికి ఎంతగా సహకరిస్తున్నప్పటికీ ప్రభుత్వం నుండి సరైన స్పందన లేకపోవటంతో పోరుబాట పట్టక తప్పలేదని అన్నారు. పిఆర్‌సిలో 30 శాతం ఐఆర్ ను వెంటనే ప్రకటించాలని కోరారు.సిపిఎస్ జిపిఎస్ లను రద్దు చేసి వెంటనే ఓ పి ఎస్ ను అమలు చేయాలని తెలిపారు. పెండింగ్ లో ఉన్న రెండు డి ఎ లు వెంటనే విడుదల చెయ్యాలని ,పెన్షనర్లకు అడిషనల్ క్వాంటం ఆఫ్ పెన్షన్ 70-75 ఏళ్ల మధ్య వయసున్న వారికి 10%, 75-80 వారికి 15% మంజూరు చేయాలనీ కోరారు. కాంట్రాక్ట్ ఉద్యోగులందరిని రెగ్యులర్ చెయ్యాలని ,. ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలి మరియు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి. అన్ని నెట్వర్క్ ఆసుపత్రిల లో ఈ హెచ్ ఎస్ కార్డ్ ద్వారా పూర్తి నగదు రహిత వైద్యం అందించాలని తెలిపారు. ఉపాధ్యాయ నియమకాలలో ప్రవేశ తలపెట్టిన అప్రెంటిషిప్ ను రద్దు చెయ్యాలని , ప్రభుత్వ, పంచాయతీ రాజ్ ఉపాధ్యాయుల ఉమ్మడి సర్వీస్ రూల్స్ అమలు చేయాలని, గురుకులాలు, సొసైటీ లు, పబ్లిక్ సెక్టార్ ఉద్యోగులకు పదవీ విరమణ వయసు 60 నుండి 62 సంవత్సరాలకు పెంచాలని తెలిపారు. రాష్ట్ర పిలుపు మేరకు 14 న తాలూకా, జిల్లాలలో నల్ల బ్యాడ్జీలతో నిరసన తాసిల్దార్ / ఆర్డీవో/కలెక్టర్లకు మెమోరాండం అందచేయుట. 15, 16 - మధ్యాహ్న భోజన సమయంలో నిరసన వ్యక్తం చేయుట.17- తాలూకా స్థాయిలోర్యాలీధర్నాచేయుట. 20 జిల్లా కేంద్రాలలో ర్యాలీ ధర్నా 21నుండి 24 వరకు రాష్ట్ర నాయకులు జిల్లాలు తిరుగుతూ ఉద్యమ కార్యాచరణను ఉధృతం చేయుట.27వ ఛలో అసెంబ్లీ ఈ కార్యక్రమంలో నాయకులు జిల్లా నాయకులు తిమారెడ్డి, నిత్యపూజయ్య, ఇరిగేషన్ యన్జి వో అసోసియేషన్ జిల్లా ఉపా అధ్యక్షులు డి.శ్రీ నివాసులు, సెక్రల్చర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, వెంకటరమరాజు, జోనల్ సెక్రటరీ రాజగోపాల్ రెడ్డి,వేటోర్నరీ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి యన్ . రాజశేఖర్, అగ్రికల్చర్ అసోసి యేషన్ రాష్ట్ర సహాధ్యక్షులు నాగార్జున, నర్సింగ్ అసోసియేషన్ నాయకులు గౌరీ, జోతి, మెడికల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పి. రామసుబ్బారెడ్డి, జిల్లా యన్. జి. వో నాయకులు, టీ. శ్రీ నివాసులు, నరేంద్ర, బాలపులయ్య,సిటీ కార్య దర్శి సైలేశ్వర్ రెడ్డి,పద్మనాబరావు,సిటీ మహిళా కన్వీనర్ ఏ. కె. పద్మజ, జిల్లా పెన్షనర్ల అసోసియేషన్ అసోసియేట్ అధ్యక్షులు రాధకృష్ణ, సుబ్బ కృష్ణ పాలొగొన్నారు ఇరిగేషన్ యన్‌జివో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు డి.శ్రీ నివాసులు, సెక్రల్చర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, వెంకటరమరాజు,జోనల్ సెక్రటరీ వేటోర్నరీ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి యన్ . రాజశేఖర్,రాజగోపాలరెడ్డి, అగ్రికల్చర్ అసోసి యేషన్ రాష్ట్ర సహాధ్యక్షులు నాగార్జున,నర్సింగ్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు గౌరీ, జోతి,మెడికల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పి. రామసుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# కాంట్రాక్ట్ ఉద్యోగుల రెగ్యులరైజేషన్ క్యాడర్ స్ట్రెంత్ సమస్య పరిష్కరించి న్యాయం చేయండి

**లక్కిరెడ్డిపల్లె మేజర్ న్యూస్ :** హెల్త్ డిపార్ట్మెంట్ లో ఇతర డిపార్ట్మెంట్లో 2014 వరకు అర్హత కలిగి కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజేషన్ ప్రక్రియ జీవోను ప్రభుత్వం విడుదల చేసింది, అయితే హెల్త్ డిపార్ట్మెంట్లో రెగ్యులరైజేషన్ కోసం డేటా అప్లోడ్ అవుతున్నవి కానీ క్యాడర్ స్ట్రెంత్ సరిగా ఉన్న వారివిమాత్రమేఅప్లోడ్అవుతున్నవిమిగతా వారికి క్యాడర్ స్ట్రెంత్ ఉన్నప్పటికీ సాంకేతిక కారణాలవల్ల అప్లోడ్ కావడంలేదని కాంట్రాక్టు ఉద్యోగులు ఆందోళనచెందుతున్నారు. రామాపురం, నూలివీడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో కేడర్ స్ట్రెంత్ ఆన్లైన్ చూపించడం లేదని కాంట్రాక్టు ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాంట్రాక్టు ఉద్యోగుల అర్హత పత్రాలను అప్లోడ్ చేయాలంటే ఆన్లైన్ తీసుకోవడం లేదని వారు ఆపోతున్నారు. దీంతో 23 సంవత్సరాలకు రెగ్యులర్ అవుతుందని ఆశపడ్డామని అయితేసాంకేతికలోపంవలనఆలస్యం అవుతుండటంతో ఎన్నికలు వస్తుందని మరికొంత భయంతో ఆందోళన చెందుతున్నామని కాంట్రాక్టు ఉద్యోగులు ఆవేదన చెందుతున్నారు. ఉన్నతాధికా రులు చొరవ తీసుకొని కాంట్రాక్టు ఉద్యోగులను కేడర్ స్ట్రెంత్ తో రెగ్యులర్ చేయాలని కాంట్రాక్టు ఉద్యోగులు కోరుతున్నారు. ఇప్పటికే రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ హెల్త్ డిటిఏ సి ఎస్ ఎం ఎస్ వారి ని సంప్రదించిన ఫలితం లేదని వారు వాపోతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు కాంట్రాక్టు ఉద్యోగ సమస్యలు పరిష్కరించి రెగ్యులర్ చేయాలని వారు కోరారు

# వైభవంగా శ్రీసంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు

– బంజారా సంఘాల సంయుక్త ఆద్వర్యంలో భారీ బైక్ ర్యాలీ,అన్నదానం



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** లంబాడీల సంస్కృతి, సంప్రదాయాలు ప్రతి బింబించే విధంగా లంబాడీల ఆరాధ్య గురువు శ్రీసంత్ సేవా లాల్ మహారాజ్ 285వ జయంతి ఉత్సవాలు బంజారా సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.గురువారం మదనపల్లి మండలం ఈశ్వరమ్మ కాలనీ, రాగిమాను వద్ద నుండి శ్రీసేవాలాల్ జయంతిని పురస్కరించుకొని బంజారా సంఘం నాయ కులు,ఆలయ కమిటీ సభ్యులు,అఖిలభారత బంజారా సేవా సంఘం మరియు 25వ వార్డు కౌన్సిలర్ ఈశ్వర్ నాయక్ సంయుక్త ఆధ్వర్యంలో భారీ ఎత్తున ద్విచక్ర వాహన ప్రదర్శన పట్టణ ప్రధాన మార్గాల మీదుగా బెంగళూరు రోడ్డులోని నక్కల దిన్నె వరకు చేరుకుంది.అలాగే స్థానిక మారెమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిం చారు.అనంతరం సేవా లాల్ మహారాజ్ విగ్రహం నికి పూజలు చేశారు. అదేవిదంగా పేదలకు అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఏటా ఫిబ్రవరి 15వ తేదీన సేవాలాల్ జయంతిని ప్రతి లంబాడీ కుటుంబం పండుగలా జరుపుకోవడం జరుగుతుందన్నారు. లంబాడీల ఆరాధ్య దైవం శ్రీసేవాలాల్ మహారాజ్ చరిత్ర గొప్పతనాన్ని చాటుతూ,లంబాడీలను జాగృతంచేయడంతోపాటు ఐక్యతను చాటిచెప్పడం జరుగుతోంద న్నారు.శ్రీ సంత్ సేవాలాల్ అడుగుజాడల్లో నడుస్తూ అయన జాతికిచేసిన సేవలకు గౌరవిస్తూ సేవా దృక్పథంతో బంజారాలు రక్తదాన శిబిరం ఏర్పాటు చేశామని చెప్పారు. అదేవిధంగాబొఘ్‌నంగా రాలతోసేవాలాల్ మరియ మ్మను స్మరించుకుంటూ నైవేద్యం సమర్పి ంచి ఆధ్యాత్మిక వాతావరణంలో వేడుకలను నిర్వహిం చారు.విగ్రహదాత ఎంపీ మిథున్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. సేవాలాల్ మహారాజును స్మరించు కుం టూసాంప్రదాయ నృత్యాలుచేశారు. కార్యక్రమంలో ఎస్టీ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, గిరిజన సంఘాలు నాయకులు,ఏడు తాండాల నుండి గ్రామ పెద్దలు,ప్రజలు పాల్గొన్నారు.

# బొల్లవరం జగన్నన్న కాలనీలను పరిశీలించిన టిడిపి ఇంచార్జ్ జీవి ప్రవీణ్ రెడ్డి

**ప్రొద్దుటూరు అర్బన్ మేజర్‌న్యూస్ :** స్థానిక ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి నియోజకవర్గ పరిధిలో జగనన్న కాలనీల ద్వారా రెండు సెంట్లలో పేదలకు ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా 24 వేల ఇళ్లు కట్టిస్తానని చెప్పి 2019 గత ఎన్నికల్లో చెప్పాడు. గురువారం ఉదయం పొట్టిపాడు రోడ్డులోని జగనన్న కాలనీలో అతని ఇచ్చిన వాగ్దానాలు పచ్చి అబద్ధాలు అని ప్రజలకు చూపించడానికి టిడిపి ఇన్చార్జ్ జీవి ప్రవీణ్ రెడ్డి లబ్ధిదారులతో కార్యక్రమం నిర్వహిం చారు. ఎటువంటి మౌలిక వసతులు లేకుండా ఈ విధంగా ఇళ్లులు నిర్మించి ప్రజల ప్రాణాలను బలి చేయడానికి కట్టినట్టు ఉన్నాయి. కార్యక్ర మంలో మోసపోయిన లబ్దిదారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# సాహిత్య డిగ్రీ కళాశాలలో ఓటు హక్కు వినియోగం పై విద్యార్థులకు చైతన్యం

– కాజీపేట మండల విద్య అధికారి ఎంఈఓ నాగస్వర్ణలత – ఓటు హక్కు మన జన్మ హక్కు

– ఒక్క ఓటు మన భవితను మారుస్తుంది – తెలుగు లెక్చరర్ భూమిరెడ్డి రవి కళ్యాణ్





**మైదుకూరు మేజర్‌న్యూస్ :** మైదుకూరు నియోజక వర్గం లోని సాహిత్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సంజీవరెడ్డి ఆదేశాల మేరకు సాహిత్య డిగ్రీ కళాశాలలో ఓటుకు పై అవగాహన సదస్సులో భాగంగా ఈనాడు ,ఈటీవీ ఆధ్వర్యంలో ఓటు హక్కు మనందరి బాధ్యత అంటూ విద్యార్థులకు చైతన్య సమితి ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాజీపేట విద్యాశాఖ అధికారి ఎంఈఓ నాగస్వర్ణలత హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి విద్యార్థిని విద్యార్థులతో ఎంఈఓ నాగస్వర్ణలత మాట్లాడుతూ ఓటు హక్కు మనందరి బాధ్యత అని దేశ భవిష్యత్తు యువతుతోనే సాధ్యమవుతుందని ప్రజాస్వా మ్యంలో ఓటును నోటుకు అమ్ముకోవద్దని మంచి నాయకత్వాన్ని ఎన్నుకోవాలని ఓటు వజ్రా యుధమని దాన్ని సక్రమంగా వినియోగిస్తే సమాజాభివృద్ధికి దోహదపడుతుందని తెలపడం జరిగింది. అలాగేతెలుగు లెక్చరర్ భూమిరెడ్డి రవి కళ్యాణ్ మాట్లాడుతూభారత రాజ్యాంగం నా దేశ ప్రజలకు కత్తి చేతికి ఇవ్వలేదు ఓటు హక్కు ఆయుధంగా ఇచ్చింది పోరాడి రాజులవుతారు అమ్ముకుని బానిసలు అవుతారు ప్రతి ఓటు హక్కుదారుడు తెలుసుకోవాలి ముఖ్యంగా యువత చైతన్యంతో ఈ దేశ భవిష్యత్తు నిర్ణయించబడు తుంది మంచి నాయకునించుకోవడంలో మంచి పరిపాలన ఊరు ప్రాంత దేశ అభివృద్ధి జరుగుతుంది. ఓటు హక్కుతో పాటు విద్యార్థులు అవినీతిపై విమర్శించే హక్కును కూడా నేర్చుకోవాలి ఓటు విలువ తెలిసినవాడు ఓటుకి వెలకట్టడు ఓటు విలువ ఆయుధం అమ్ముకోవడం అమాయకత్వం ఓటు వేయడం మానవ హక్కు మీ రాజ్యాంగ హక్కు వృధా చేసుకోవద్దు మద్యం మత్తులో తూగొద్దు అనర్హులకు ఓటు వేయద్దు ప్రలోభాలకు లొంగొద్దు ఓటు హక్కు అమ్ముకోవద్దు అభ్యర్థుల కులమతాలు కాదు వారి అభిమతాలు ముఖ్యం ప్రలోభానికి ప్రచారానికి లొంగకండి ప్రజా ప్రయోజనాలను పణంగా పెట్టండి నిజాయితీగా ఓటు వేయండి నిజాయితీ గల వ్యక్తులను ఎన్నుకోండి నిజాయితీ గల వారెవరు లేకుంటే నోట నొక్కండి యువత నిర్మించాల్సింది అవినీతిరహిత నవ్య భారతదేశాన్ని యువతగా మన కర్తవ్యాన్ని నెరవేర్చడానికి ఇదే సరైన సమయంఓటు ప్రజాస్వామ్యానికి పునాది. ఓటు అనే రెండక్షరాల పదం దేశ చరిత్రనే మార్చేస్తుంది. కేంద్ర ప్రభుత్వం జనవరి 25ను జాతీయ ఓటర్ల దినోత్సవంగా ప్రకటించింది. కుల, మత, ప్రాంత, లింగ, జాతి, భాష అనే భేదం లేకుండా దేశంలో నివసించే 18 సంవత్సరాలు నిండిన పౌరులు అందరికీ భారత రాజ్యాంగం ఆర్టికల్ 326 ద్వారా ఓటు హక్కును కల్పిస్తున్నది భూమి రెడ్డి రవి కళ్యాణ్ తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో కామర్స్ లెక్చలర్ నవీన్ మరియు పాత్రికేయులు జంపన కోటేశ్వర్ రెడ్డి, బోర్ర శివరామిరెడ్డి రెడ్డి పాల్గొనడం జరిగింది.

# ఒంటిమిట్ట మండల పరిషత్ ఉపాధ్యక్షులు గడ్డం జనార్దన్ రెడ్డి మృతి

**రాజంపేట ప్రతినిధి మేజర్‌న్యూస్ :** ఒంటిమిట్ట మండల పరిషత్ ఉపాధ్యక్షులు వైసీపీ నాయకుడు గడ్డం జనార్ధన్ రెడ్డి హైదరాబాద్ లోని అపోలో హాస్పిటల్ నందు ఆరోగ్యం బాగా లేక బుధవారం మరణించడం జరిగింది ఇతని స్వగ్రామం మంటపం పల్లె యం యల్ ఏ మేడా మల్లికార్జున రెడ్డికి ముఖ్య అనుచరుడు వీరి మృతి పట్ల యంయల్ఏ మేడ, జడ్ పి చైర్మన్ అమర్ నాద రెడ్డిఒంటిమిట్టమండలపరిషత్ అభివృద్ధి కార్యాల యంఅధికారులు,సిబ్బంది,మండలంలోని పంచా యతీకార్యదర్శులు, సచివాలయం సిబ్బంది, వైసీపీ నాయకులు, కార్యకర్తలు సంతాపం వ్యక్తం చేశారు



# రాష్ట్ర జేపసీ పిలుపుమేరకు నల్లబ్యాడ్జీలతో భోజన విరామసమయంలో నిరసన తెలిపిన ఉద్యోగులు



**రాజంపేట ప్రతినిధి మేజర్‌న్యూస్ :** రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు అండ్ బి ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ఉద్యోగులు,మున్సిపల్ కార్యాలయం ఉద్యోగులు ,ఆర్టీసీ ఉద్యోగులు మధ్యాహ్నం భోజన విరామ సమయమునందు వారి కార్యాలయం నందు నల్ల బ్యాడ్జీలు ధరించి తమ నిరసన తెలియజేయడం జరిగినది ఈ కార్యక్రమం జేఏసీ చైర్మన్ ఎస్ వెంకటరమణ ఆధ్వర్యంలో జరిగినది.



# సాయి బాబా ఆలయంలో మాఘమాస ప్రత్యేక పూజలు

భక్తుల సహకారంతో అన్నదానం

**పులివెందుల మేజర్ న్యూస్ :** పులివెందుల పార్నపల్లి రోడ్డు రిషి స్కూల్ ఎదురుగా కొలువై ఉన్నటు వంటి శ్రీ శిరిడి సాయిబాబా ఆల యంలో గురువారం మాఘ మా సాన్ని పురస్కరించుకొని స్వామివారికి ప్రత్యేక పూజలు, ప్రత్యేక అలంకా రంలో స్వామివారు దర్శనాన్ని ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమాల్లో భాగంగా స్వామివారికి ఉదయాస్త మాన పంచామృత అభిషేకం సహస్ర నామార్చన అష్టోత్తర శతనామావళి ప్రత్యేక అలంకారంలో స్వామివారు కనువిందుగా దర్శనాన్ని ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ శ్రీ రామ సుబ్బయ్య మాట్లా డుతూ మాఘమాసాన్ని పురస్కరిం చుకుని స్వామివారికి ప్రత్యేక పూజలు ప్రత్యేక అలంకారాలు నిర్వహించడం జరుగుతుందని, గురువారం ఆలయ ప్రాంగణంలోభక్తులసహాయ సహకా రాలతో అన్నదాన కార్యక్ర మాలు చేయడం జరుగుతుందని, భక్తులు మహిళలు ఈ మాఘ మాసంలో భాగస్నానాలు ఆచరించి ఎంతో నమ్మకంతో ఆలయానికి వచ్చి తమ మొక్కులుచెల్లించుకోవడం జరుగు తోందని వాటిలో భాగంగానే ప్రతి గురువారం పెద్ద సంఖ్యలో అన్నదాన కార్యక్రమాలుచేపట్టడం జరుగుతుం దని తెలిపారు. అనం తరం ఆలయ నిర్వాహకులుఏర్పాటు చేసినటువంటి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలోఆలయసేవ నిర్వాహ కులు, అన్నదాన ఉదయ దాతలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు



## రేఖలకుంట గ్రామంలో శ్రీశ్రీ రాణి బావి గంగమ్మ దేవత ఆలయ పునః నిర్మాణం కార్యక్రమం

### కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి - మైదుకూరు ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురామిరెడ్డి ఎమ్మెల్సీ ఆర్ రమేష్ యాదవ్ -వైఎస్ఆర్సిపి జిల్లా పార్లమెంటరీబిఅధ్యక్షుడు కే సురేష్ బాబు





**మైదుకూరు మేజర్ న్యూస్ :** దేవాదాయ శాఖ నుంచి మంజూరైన రూ కోటి ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ విరాళం 25 లక్షలు తో ఈ పురాతన ఆలయాన్ని తిరిగి నిర్మించనున్నారు. ఈ సందర్భంగా యాదవ ఆత్మీయ సమ్మేళనం జరిగింది ఈ సమ్మేళన సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నకడప పార్లమెంట్ సభ్యులువైఎస్ అవినాష్ రెడ్డి మాట్లాడుతూబీసీలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి బ్యాక్ వర్డ్ క్లాస్ కాకుండాబ్యాక్ బోన్ క్లాస్ గా భావిస్తున్నారు అందుకు నిదర్శనమే ఎమ్మెల్సీగా ఆర్ రమేష్ యాదవ్ నియామకం బీసీ నాయకుడు ఆర్ కృష్ణయ్య వైఎస్సార్సీపీలో సభ్యుడు కాకపోయినా రాజ్యసభ సభ్యునిగా నియమించిన సీఎం వైఎస్ జగన్ సీఎం క్యాబినెట్లో 70 శాతం మంది బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీలే ఉన్నారు పార్లమెంటు రాజ్యసభ అభ్యర్థులుగా కూడా బీసీలకు ప్రాధాన్యత ఇచ్చారు సామాజిక న్యాయం చేయడంలో వెనుకంజ వేసే ఉద్దేశం లేదని చెప్పేందుకే ఏలూరు నరసరావుపేట పార్లమెంట్ అభ్యర్థులుగా కారుమూరు రవి అనిల్ కుమార్ యాదవ్ లను ఎంపిక చేసిన సీఎం వైఎస్ జగన్ పవన్ కళ్యాణ్ వంటి స్టార్ క్యాంపెన్నర్లు ఉన్నారని చంద్రబాబు భావిస్తున్నారు సంక్షేమ పథకాల నో పొందిన కోట్లాదిమంది లబ్ధిదారులే స్టార్ కాంపౌండ్లుగా జగన్ భావిస్తున్నారు అందరి జీవితాల్లో వెలుగులు తీసుకురావాలనే జగన్ ధ్యేయం హూ ఐదు యాభై కోట్లతో కడపలో బీసీ భవన్ రెండు నెలల్లో నిర్మించనున్నాం ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురామిరెడ్డి మాట్లాడుతూబిగత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి తేడాను బేరీజు వేసుకోండి 24 గంటలు అందుబాటులో ఉండేది ఎవరో ఆలోచించండి పార్ట్ టైం రాజకీయాలు చేస్తున్న వారిని సాగనంపండి 2014 నుంచి 19 వరకు అధికారంలో ఉన్న చంద్రబాబు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలకు చేసింది ఏమీ లేదు 10 శాతం ఉన్న ముస్లింలకు ఏడు శాతం ఉన్న ఎస్టీలకు చంద్రబాబు తన క్యాబినెట్లో మంత్రి పదవులు ఇవ్వలేదు మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి అనుకున్నా రమేష్ యాదవ్ను సీఎం వైఎస్ జగన్ ఎమ్మెల్సీగా చేశారు టిడిపి ఒక పెత్తందారి పార్టీ రాష్ట్రంలో 3.5% ఉన్న క్రమ కులస్తులకే అధిక ప్రాధాన్యత ఇచ్చి స్పీకర్ మంత్రి పదవులు ఇచ్చిన చంద్రబాబు వైయస్ జగన్ అన్ని కులాలను మతాలను ఆదరిస్తున్నారు అభివృద్ధి సంక్షేమం దృష్టిలో



పెట్టుకొని వైఎస్సార్సీపిని మళ్లీ ఆదరించండిసురేష్ బాబు మాట్లాడుతూ 76 ఏళ్ల స్వాతంత్ర దేశంలో బీసీలకు ఎవరు ఏమి చేయలేదు ఎన్టీఆర్ వైయస్సార్ తర్వాత బీసీలకు న్యాయం చేసింది వైఎస్ జగన్ ఒక్కడే చట్టసభలకు బీసీలను పంపాలనుకున్నది జగన్ ఒక్కరే చంద్రబాబు తన సొంత సామాజిక వర్గానికి రాజ్యసభ సీట్లు ఇచ్చారు టిడిపిలో బీసీలకు ప్రాధాన్యత లేదు వైఎస్ జగన్ జిల్లాలో యాదవులకు ఎన్నో పదవులు ఇచ్చారు ఎన్నికల సమీపిస్తున్నందున భవిష్యత్తుకు గ్యారెంటీ అంటూ చంద్రబాబు వస్తున్నారు. భవిష్యత్తుకు గ్యారెంటీ అంటే తన భవిష్యత్తుకు అని అర్థంఎమ్మెల్సీ రమేష్ యాదవ్ మాట్లాడుతూబిఊపిరి ఉన్నంతవరకు వయసు కుటుంబానికి విధేయుడుగా ఉంటానేను ఎమ్మెల్సీగా చట్టసభలు అడుగుపెట్టానంటే ఆ ఘనత సీఎం వైఎస్ జగన్దే 200 ఏండ్ల చరిత్ర ఉన్న రాణీ బాబి గంగమ్మ దేవత ఆలయాన్ని ఎవరూ పట్టించుకోలేదు నేను అడిగిన వెంటనే ఎమ్మెల్యే రఘురామిరెడ్డి ఎంపీ అవినాష్ రెడ్డి ముఖ్యమంత్రితో మాట్లాడి కోటి రూపాయలు మంజూరు చేయించారు జిల్లాలో యాదవ కులానికి చెందిన వారికి ఎన్నో పదవులు ఇచ్చిన వైఎస్ జగన్ యాదవులంతా ఏకతాటిపై నిలిచి వైఎస్ఆర్సిపి కి ఒక్క ఓటు కూడా పక్కకు పోకుండా వేయాలిఈ కార్యక్రమంలో నియోజకవర్గ యాదవ సోదరులు ,వై.యస్.ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో ఉపాధి పనులు వెంటనే ప్రారంభించాలి

**మైదుకూరు మేజర్న్యూస్ :** మహాత్మ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద గ్రామాలలో కూలీలకు ఉపాధి పనులు వెంటనే ప్రారంభించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జి,శివకుమార్ వి,అన్వేష్ డిమాండ్ చేశారు, గురువారం ఉదయం డ్వామా పిడి యదభూషణ్ రెడ్డి కి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శివకుమార్ అన్వేష్ మాట్లాడుతూ ఈ సంవత్సరం వర్షాలు పడక గ్రామాలలో కూలీలకు పనులు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అదేవిధంగా వలసలు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉపాధి హామీ పనులు యుద్ధ ప్రాతిపదిక మీద పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు అదే విధంగా కూలీలకు నేటి ధరలకు అనుగుణంగా 600రూపాయలుఇవ్వాలని పనిముట్లు ఇవ్వ కుండా గత ఐదు సంవత్సరాల నుంచి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నది వంద రోజులు పూర్తయిన వారందరికీ పనిముట్లు ఇవ్వాలని కోరారు పెండింగ్ లో ఉన్నటువంటి బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు కేంద్ర ప్రభుత్వం వేసవి అలవెన్స్తో పాటు పనిముట్లకు త్రాగునీరుకు మజ్జిగ



తదితర అలవెన్స్ లను యధావిధిగా అమలు చేయాలని కోరారు లేనియెడల ఈనెల 16వ తేదీ దేశవ్యాప్తంగా గ్రామీణ బంద్ నిర్వహిస్తున్నారు వ్యవసాయ కార్మికులందరూ మండల కేంద్రాలలో నిరసన ప్రదర్శనలు చేపట్టాలని కోరారు.

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుండి తెలుగుదేశం పార్టీలోకి 50 కుటుంబాలు చేరిక



**మైదుకూరు మేజర్ న్యూస్ :** తిరుమల తిరుపతి దేవస్థానం మాజీ చైర్మన్ తెలుగుదేశం పార్టీ మైదుకూరు నియోజకవర్గ ఇన్చార్జ్ పుట్ట సుధాకర్ యాదవ్ ప్రొద్దుటూరు లోని తెలుగుదేశం పార్టీ క్యాంప్ ఆఫీస్ నందు మైదుకూరు మున్సిపాలిటీ లోని 22 వ వార్డు వీణ విజయరామరాజు కాలనీ కి చెందిన వైఎస్ఆర్సిపి నాయకులు బివి రమణ, వై.రాజేష్, పి,పాలకొండయ్య, పి.శివ,కె.నవీన్ ఏ సుబ్బరాయుడు,బి సాలమ్మ, సి సుబ్బమ్మ, ఎస్ కిషోర్, ఏ.శివ, డి మహేష్ , బి.గని మరియు వారి అనుచర వర్గం 50 కుటుంబాలు వైఎస్ఆర్సిపి నుండి తెలుగుదేశం పార్టీలోకి శ్రీ పుట్టా సుధాకర్ యాదవ్ గారి సమక్షంలో చేరడం జరిగినది. ఈ కార్యక్రమంలో మైదుకూరు మున్సిపాలిటీ క్లస్టర్ ఇంచార్జ ఆకుల కృష్ణయ్య, కటారి కృష్ణ,మేకల బాబు చెన్నుపల్లి సుబ్బారెడ్డి, మాదం రమణ,తుపాకులరమణ,భూమిరెడ్డి ప్రసాదు, బండి అమర్నాథ్, కొండపల్లి ఉమాకాంత్ ,చిలుమల నారాయణ, చిలమల నాగయ్య, గంతల రాయప్ప తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.



## మే హెల్ప్ యు ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదానం



**ప్రొద్దుటూరు అర్బన్ మేజర్ న్యూస్ :** మేఐహెల్ప్యు ఫౌండేషన్ స్థానిక పట్టణ పరిధిలో గవర్నమెంట్ హాస్పిటల్ లో నందు చికిత్స పొందుతున్న రమజ్యోతి అనే గర్భిణీ మహిళకు ఆపరేషన్ కొరకు ౦ పాజిటివ్ రక్తం అత్యఅవసరంకాగా వారు మేఐహెల్ప్యు ఫౌండేషన్ ఫౌండర్ మోరే.లక్ష్మణ్ రావుని సం ప్రదించగా వారు వెంటనే స్పం దించి.. మేఐహెల్ప్యు ఫౌండేషన్ సభ్యుడు అయిన మునీంద్రా అనే యువకుడు చేత ౦ రక్తదానం చేయిం చారు.ఈ కార్యక్రమంలో ఫౌండే షన్ ఫౌండర్ మోరే లక్ష్మణ్ రావు,(ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్)సుబహాన్ ,అశోక్,వినోద్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.
సంప్రదించవలసిన నంబర్లు: 8297253484,9182244150